

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com

# అక్షర రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA | RNI No: TELTEL/2024/86684

మేడ్చల్-మల్కాజ్‌గిరి | శనివారం | 13.09.2025 | సంపుటి : 2 | సంచిక :221 | పేజీలు : 8 | వెల : 2/-

MEDCHAL-MALKAJGIRI | Saturday | 13.09.2025 | volume : 2 | Issue : 221 | Pages : 8 | Cost : 2/-



విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575


## దక్షిణ భారత కుంభమేళాగా

# గోదావరి పుష్కరాలు



### గోదావరి పుష్కరాలపై సీఎం రేవంత్ సమీక్ష

**శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలన్న సీఎం**

**ముందస్తు ప్రణాళికలపై అధికారులకు ఆదేశం**


గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. ఇక, గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 12: గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలన్నారు. అందుకు అవసరమైన ముంద స్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారు లకు దిశానిర్దేశం చేశారు. అలాగే, రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీంతో పాటు పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అయితే, 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి.

- మిగతా 2వ పేజీలో

## సింగరేణికి కొత్త బ్లాక్‌లు

# దక్కడం లేదు



**ఖనిజాల తవ్వకాల్లోనూ సింగరేణికి ప్రాధాన్యం ఇవ్వాలి**

**గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతున్న సింగరేణి**

**మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి**

సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఖనిజాల తవ్వకాల్లోనూ పాల్గొనాలని సింగరేణి బోర్డు నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా సింగరేణి సంస్థకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. సింగరేణి బోర్డు బొగ్గు తవ్వకాలు పెంచడంతోపాటు ఇతర మినరల్స్ మైనింగ్ చేయాలని నిర్ణయం తీసుకుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

హైదరాబాద్,సెప్టెంబర్12: రాయచూరు, దేవదుర్గ ప్రాంతాల్లో కాపర్ అండ్ గోల్డ్ మైనింగ్ యాక్షన్‌లో సింగరేణి పాల్గొందని గుర్తు చేశారు. దాని వల్ల సింగరేణి 37.75శాతం వాటాను దక్కించుకుందని హర్షం వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లోని ఎన్టీపీసీలకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే

- మిగతా 2వ పేజీలో



## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

**రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము**

**హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు**

03

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 : భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధా కృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు–, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు.

## ఈ యేడాది చివర్లో భారత్‌కు ట్రంప్

**క్వాడ్ దేశాధినేతల సమావేశాల్లో పాల్గొనే ఛాన్స్**



రష్యా చమురు కొనుగోలు కారణం చూపి ట్రంప్ విధించిన భారీ సుంకాలతో భారత్-అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు-చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ఈ ఏడాది చివర్లో భారత్‌కు వచ్చే అవకాశం ఉ ంది. ఈ ఏడాది నవంబర్‌లో భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశం ఉన్నట్లు అమెరికా రాయబారి సెర్గీ గోర్ వెల్లడించారు.

03



## పాలసీ ఏదైనా.. పాన్ ఇండియా లెవల్‌లోనే

**కాలుష్యం కట్టడిపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 : కాలుష్యాన్ని కట్టడి చేసే విధానాలు ఏవైనా కేవలం దిల్లీకి మాత్రమే పరిమితం కావని శుక్రవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దిల్లీ ఎన్సీఆర్ పరిధిలో వాయుకాలుష్యం ప్రమాదకర స్థాయిలోనే ఉన్నందున బాణసంచా విక్రయాలను నిషేధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఏప్రిల్ 3న తీర్పునిచ్చింది. దీనికి సంబంధించి దాఖలైన పిటిషన్లపై తాజాగా విచారణ జరిగింది. "దిల్లీ-ఎన్సీఆర్ పరిధిలో ప్రజలకు స్వచ్ఛమైన గాలి పీల్చుకునే హక్కు ఉన్నప్పుడు మిగతావారికి ఉండదా..? పాలసీ ఏదైనా పాన్‌ఇండియా లెవెల్‌లోనే ఉండాలి. ప్రముఖ వ్యక్తులు ఉన్నారని దిల్లీకి మాత్రమే విధానాలు రూపొందించబోం" అని కోర్టు వ్యాఖ్యలు చేసింది.

06

04

## సుప్రీంకోర్టు ప్రాంగణంలో ఫొటోలు, రీల్స్‌పై నిషేధం

**సర్వోన్నత న్యాయస్థానం నిషేధం విధిస్తూ సర్క్యులర్ జారీ**



06

## భారత్‌ను చైనాకు దూరం చేయడమే

# మా ప్రాధాన్యం

**అమెరికా రాయబారి సెర్గీ గోర్ కీలక వ్యాఖ్యలు**

భారత్-అమెరికాల మధ్య టారిఫ్ వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఇరుదేశాల మధ్య సంబంధాలపై భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను చైనాకు దూరం చేసి యూఎస్‌కు దగ్గర చేసుకోవడమే తమ ప్రాధాన్యమన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను యూఎస్ వైపునకు తీసుకురావడం అత్యంత ముఖ్యమైన విషయమని గోర్ పేర్కొన్నారు. ఈక్రమంలో దాన్ని చైనా నుంచి దూరం చేయాల్సి ఉందన్నారు. తమ ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్ఎన్‌జీ కోసం భారత్ ప్రధాన మార్కెట్ కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు

## ఓటు చోరీ కాదు.. ఎమ్మెల్యేల చోరీపై మాట్లాడాలి

**రాహుల్‌కు కేటీఆర్ గట్టి సవాల్**



బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ మార్చిన ప్రతి ఒక్క ఎమ్మెల్యేను రాహుల్ గాంధీతో సహా అనేక మంది కాంగ్రెస్ నేతలు స్వయంగా కలిశారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు తీసుకున్న ఫోటోలను సోషల్ మీడియాలో చూపించి ఇవ్వాళ వీళ్లను మీరు గుర్తుపట్టగలరా అని ఎద్దేవా చేశారు.

03



## ఓటు చోరీ కాదు..
# ఎమ్మెల్యేల చోరీపై మాట్లాడాలి
### రాహుల్‌కు కేటీఆర్ గట్టి సవాల్

**హైదరాబాద్, సెప్టెంబర్ 12 :** బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ మార్చిన ప్రతి ఒక్క ఎమ్మెల్యేను రాహుల్ గాంధీతో సహా అనేక మంది కాంగ్రెస్ నేతలు స్వయంగా కలిశారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు తీసుకున్న ఫోటోలను సోషల్ మీడియాలో చూపించి ఇవ్వాళ వీళ్లను మీరు గుర్తుపట్టగలరా అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ టికెట్ మీద గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలు, ఇప్పుడు మేము కాంగ్రెస్‌లో చేరలేదని అంటున్నారు.. ఇది ఎంత వరకు కరెక్ట్ అని కేటీ–ఆర్ ప్రశ్నించారు. అది కాంగ్రెస్ కండువా కాదు అని అంటు–న్నారు, మీరు దీన్ని ఒప్పుకుంటారా అని కేటీ–ఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఇంకేమిటి?' అంటూ రాహుల్ గాంధీని నిలదీశారు. ఓటు– చోరీ గురించి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకంటే, ఎమ్మెల్యేల చోరీ కూడా చిన్న నేరం కాదని వ్యాఖ్యానించారు. ఈ ద్వంద ప్రమాణాలపై రాహుల్ గాంధీకి సిగ్గు లేదని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు

## రైతు సమస్యలు ప్రస్తావిస్తే కేసులా?
### మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 12 :** రైతుల యూరియా కష్టాలను చూపిస్తే మీడియాపై కేసులు పెడ తారా..? అణిచివేతలు, ఆంక్షలతో జర్నలిస్టు లను భయపెడుతారా..? అని కాంగ్రెస్ సర్కార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నిలదీ శారు. రైతులు పడుతున్న యూరియా కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన ఖమ్మం రిపోర్టర్ సాంబశివరా వుపై పోలీసులు అక్రమ కేసులు బనాయిం చడం దుర్మార్గం అని మండిపడ్డారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన జర్నలిస్టుపై పోలీసులు ఉల్టా కేసులు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం. గడిచిన 2 నెలలుగా రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం.. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్న మీడియా ప్రతినిధులపై కేసులు పెట్టడం శోచనీయం. శాంతిభద్రతల నిర్వహణను పక్కన పెట్టి ప్రజల గొంతు నొక్కేందుకు పోలీసులను వాడడం అప్రజాస్వామికం. జర్నలిస్ట్ సాంబశివరావుపై పెట్టిన కేసులను తక్షణం ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## గ్రూప్-2 పోస్టులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ తేదీలు ప్రకటన




**హైదరాబాద్:** గ్రూప్–2 పోస్టులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ మూడో విడత తేదీలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. సెప్టెంబరు 13న ఉదయం 10.30 గంటల నుంచి నాంపల్లి పబ్లిక్‌గార్డెన్‌లోని సురవరం ప్రతాప్‌రెడ్డి యూనివర్సిటీలో ధ్రువీకరణ పత్రాల పరిశీలన జరుగుతుందని కమిషన్ తెలిపింది. ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు హాజరయ్యాక సమర్పించాల్సిన పత్రాలు ఇంకా ఏమైనా పెండింగ్‌లో ఉంటే వాటిని సెప్టెంబరు 15న సమర్పించవచ్చని పేర్కొంది. మొత్తం 783 పోస్టులకు గ్రూప్–2 నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను https://www.tgpsc.gov.inలో అందుబాటులో ఉంచినట్టు టీజీపీఎస్సీ తెలిపింది.

## ఈనెల 15 నుంచి తెలంగాణలో వృత్తి విద్యా కళాశాలల నిరవధిక బంద్

**హైదరాబాద్:** ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు తక్షణం విడుదల చేయకపోతే ఈనెల 15 నుంచి కళాశాలలను నిరవధికంగా బంద్ చేయనున్నట్టు తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డిని కలిసిన సమాఖ్య సభ్యులు పీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేసే వరకు బంద్ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి రోజును ఇంజినీర్స్ డేగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆ రోజును బ్లాక్ డేగా ప్రకటిస్తూ ఇంజినీరింగ్, ఫార్మా, నర్సింగ్, ఎంబీఏ, ఎంసీఏ సహా వృత్తి విద్యా కళాశాలలు బంద్ నిర్వహిస్తాయని తెలిపారు. డిగ్రీ, పీజీ కాలేజీలు 16వ తేదీ బంద్ చేపటట్టనున్నట్టు ప్రకటించాయి. రూ.10వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బాకాయిలు ఉన్నాయని, వాటిలో ఇప్పటికే టోకెన్లు విడుదల చేసిన రూ.1200కోట్లు అయినా ఈనెల 30వ తేదీ నాటికి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలు బంద్ కొనసాగిస్తే దాదాపు పది లక్షల మంది విద్యార్థులపై ప్రభావం పడే అవకాశం ఉంది. దీంతో ఉన్నత విద్యా మండలి, ప్రభుత్వం తక్షణం బకాయిలను విడుదల చేయాలని కళాశాలల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి.

## దక్షిణ భారత కుంభమేళాగా
# గోదావరి పుష్కరాలు

- గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు
- తీరప్రాంత ఆలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు
- పుష్కరాలపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, సెప్టెంబర్ 12 :** గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేణు నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్లు నిర్మించాలని సీఎం ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకేసారి రెండు లక్షల మంది స్నానం చేసే విధంగా ఘాట్లు ఉండాలని తెలిపారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి పరిసరాల ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల సరిహద్దుల్లో ఉన్న గోదావరి పరివాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్లను విస్తరించడంతో పాటు, రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. పుష్కర స్నానాల కోసం వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాటులు లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.

### 2027 జులై 23 నుంచి గోదావరి పుష్కరాలు

2027 జులై 23 నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల సమయం ఉందని పేర్కొంటూ, శాశ్వత మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల తీరప్రాంతం ఉందని, దాదాపు 74 చోట్ల ఘాట్ల ఏర్పాట్ల అవసరం ఉందని అధికారులు వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరం తదితర ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రధాన ఆలయాల వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండే కారణంగా, వాటి పరిసరాల్లో పుష్కర ఘాట్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆలయ అభివృద్ధితో పాటు, అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రెండో ప్రాధాన్యతగా, పుష్కర స్నానాలకు అనుకూలంగా గోదావరి తీరప్రాంతాలను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు ఘాట్ల వద్దకు చేరినప్పటికీ ఇబ్బంది లేకుండా రహదారుల నిర్మాణం, వాహనాల పార్కింగ్, తాగునీరు, ఇతర అవసరమైన వసతులన్నీ అందుబాటులో ఉండేలా ప్లాన్ చేయాలని ఆదేశించారు. మహా కుంభమేళా మరియు ఇతర రాష్ట్రాల్లో జరిగిన పుష్కరాల నిర్వహణ, ఆలయాల అభివృద్ధిలో అనుభవం ఉన్న కన్సల్టెన్సీలను నియమించాలని సూచించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి తీరం వెంట ఉన్న అన్ని ఆలయాలను సందర్శించి, విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేయాలని ఆదేశించారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్‌లు రూపొందించాలని పేర్కొన్నారు. పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలైన స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ మొదలైన వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందుకు కావలసిన అనుమతులు తీసుకోవాలన్నారు. దక్షిణ భారత కుంభమేళాగా పుష్కరాలను ఏర్పాటుచేస్తున్న నేపథ్యంలో, భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరేందుకు పనుల జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. పర్యాటక, నీటి పారుదల, దేవాదాయ శాఖల సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# సింగరేణికి కొత్త బ్లాక్‌లు దక్కడం లేదు

- ఖనిజాల తవ్వకాల్లోనూ సింగరేణికి ప్రాధాన్యం ఇవ్వాలి
- గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతున్న సింగరేణి
- వీడియో సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి




**హైదరాబాద్, సెప్టెంబర్ 12 :** సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఖనిజాల తవ్వకాల్లోనూ పాల్గొనాలని సింగరేణి బోర్డు నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా సింగరేణి సంస్థకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సచివాలయంలో వీడియో ద్వారా మాట్లాడారు. సింగరేణి బోర్డు బొగ్గు తవ్వకాలు పెంచడంతోపాటు ఇతర ఖనిజ తవ్వకాల్లోనూ పాల్గొనాలని నిర్ణయం తీసుకుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాయచూరు, దేవదుర్గ ప్రాంతాల్లో కాపర్ అండ్ గోల్డ్ మైనింగ్ యాక్షన్‌లో సింగరేణి పాల్గొనిందని గుర్తు చేశారు. దాని వల్ల సింగరేణి 37.75 శాతం వాటాను దక్కించుకున్నదని హర్షం వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లోని ఎన్టీపీసీలకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నాయని తెలిపారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేట్ వ్యక్తులకు వెళ్తాయని భట్టి విక్రమార్క తెలిపారు. సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లు ఇప్పటికే ప్రైవేట్ వ్యక్తులకు వెళ్లాయని గుర్తు చేశారు. అందుకే సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనాలని సూచించారు. దాంతో సింగరేణిలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతోందని పేర్కొన్నారు. దేశానికి క్రిటికల్ మినరల్స్ అందించడంలో భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంతో సింగరేణి ముందుకు వెళ్తుందని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. కీలక ఖనిజాల వెలికితీతలో కూడా కేంద్రం సింగరేణి సంస్థకు అవకాశం కల్పించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. రాయచూర్, దేవదుర్గ్ బెల్ట్‌లో రాగి, బంగారం ఖనిజాల అన్వేషణలో, కర్ణాటకలో రాగి, బంగారం మైనింగ్ గనుల తవ్వకాల వేలంలో సింగరేణి సంస్థ పాల్గొన్నదని భట్టి తెలిపారు. కీలక ఖనిజాల తవ్వకాల కోసం "సింగరేణి గ్లోబల్" అనే పేరుతో సంస్థ ముందుకు వెళ్తోందని చెప్పారు. దేశంలో జరుగుతున్న బొగ్గు గనుల వేలంలో కొన్నాళ్లుగా సింగరేణి పాల్గొనడం లేదని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ వేలంలో ఎందుకు పాల్గొనడం లేదో తాము పరిశీలించామని అన్నారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనక పోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేట్ వ్యక్తులకు వెళ్తాయని, సింగరేణి సంస్థకు అదనంగా రావాల్సిన బొగ్గు బ్లాక్‌లు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త బ్లాక్‌లు కేటాయించకపోవడంతో సింగరేణి సంస్థ ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలిపారు. సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు బ్లాక్‌లు దక్కని పరిస్థితి నెలకొనడంతో, కొత్త బ్లాక్‌లు రాకపోతే సింగరేణిని మూసివేయాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. సింగరేణికి కొత్త బ్లాక్‌లు రాకపోవడం వల్ల ఆ సంస్థతో పాటు రాష్ట్రానికి కూడా నష్టం జరుగుతుందని హెచ్చరించారు. వేలం ద్వారా పొందే రాయల్టీ ఆ రాష్ట్రాలకే చెందుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## హ్యూమన్ ట్రాఫికింగ్ అండ్ బాండెడ్ లేబర్
### మీడియా అకాడమీ ఆధ్వర్యంలో 16న వర్క్ షాప్

**హైదరాబాద్, సెప్టెంబర్ 12 :** తెలంగాణ మీడియా అకాడమీ మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా ఈనెల 16న మంగళవారం ఉదయం 10:00 గంటలకు 'హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు బాండెడ్ లేబర్' అంశాలపై ప్రత్యేక మీడియా వర్క్ షాప్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమం మీడియా ప్రతినిధులకు అవగాహన పెంపొందించేలా, ఈ నేరాల తీవ్రతను అర్థం చేసుకోవడం, బాధితుల పట్ల ప్రదర్శించే వైఖరి లక్ష్యంతో ఏర్పాటు చేసారు. ఈ వర్క్ షాప్‌లో 'హ్యూమన్ ట్రాఫికింగ్ బాండెడ్ లేబర్' బాధితుల పునరావాసం, న్యాయపరమైన, సమాజపరమైన మద్దతు అంశాలపై నిపుణులు ప్రసంగించ నున్నారు. అలాగే, మీడియా పాత్ర, బాధితుల గౌరవాన్ని కాపాడుతూ సమగ్ర కథనాలను తయారు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగుతాయి. సివిల్ సొసైటీ ప్రతినిధులు, న్యాయ నిపుణులు, అనుభవజ్ఞులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ వేదిక జర్నలిస్టులు, ఎడిటోరియల్ టీంలకు అత్యంత ఉపయోగకరంగా ఉండనుంది. తెలంగాణ మీడియా అకాడమీ ఈ సమస్యపై జర్నలిజానికి అవసరమైన అవగాహనను పెంచే లక్ష్యంతో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూ వస్తోంది. ఈ రంగంలో దేశవ్యాప్తంగా చేసిన అవిశ్రాంత సేవను మనందరికీ పరిచయం చేస్తూ, న్యాయ వ్యవస్థతో కలిసి పని చేస్తోంది. ఈ వర్క్ షాప్‌లో పాల్గొనదలచిన మీడియా ప్రతినిధులు 15న మధ్యాహ్నం 1-00 గంట వరకు తమ పేరు, సంస్థ పేరు, హోదా మరియు పని చేస్తున్న ప్రదేశంతోపాటు–తమ మొబైల్ నెంబర్ ను ఈ కార్యాలయ మేనేజర్ సెల్ నెంబర్ 7093600977కు వాట్సాప్ ద్వారా రిజిష్టర్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. ముందుగా నమోదు చేసుకున్న మొదటి 70 మంది జర్నలిస్టులకు మాత్రమే ఈ వర్క్ షాప్ లో పాల్గొనుటకు అనుమతించబడును.

## రెండేళ్ల కుమార్తెను చంపి ప్రియుడితో పరారైన మహిళ

**మెదక్ :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం శభాష్‌పల్లిలో దారుణం చోటు చేసుకుంది. వివాహిత రెండేళ్ల కుమార్తెను చంపి ప్రియుడితో పరారైన ఘటన కలకలం రేపింది. మే 27 నుంచి కుమార్తెతో సహా మమత (22) కనిపించకుండా పోయింది. భర్త ఫిర్యాదుతో అదృశ్యం కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు చేపట్టారు. గుంటూరులో మమత, ప్రియుడు ఫయాజ్ (30)ను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. రెండేళ్ల కుమార్తె గురించి నిలదీయగా.. చిన్నారిని చంపి పాతిపెట్టినట్టు మమత, ఫయాజ్ తెలిపారు. గ్రామ శివారులో తల్లి చూపించిన చోట పోలీసులు తవ్వి.. చిన్నారి కళేబరం వెలికితీశారు. నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్ తెలిపారు.

## కాప్రాలో నడి రోడ్డుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్య

**కాప్రా:** మేడ్చల్ జిల్లా కాప్రాలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో దారుణం చోటు చేసుకుంది. నడిరోడ్డు మీద అందరూ చూస్తుండగానే రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీకాంత్‌రెడ్డిని ఓ దుండగుడు హత్య చేశాడు. అడ్డువచ్చిన వ్యక్తిని కత్తితో బెదిరించి.. అక్కడి నుంచి పారిపోయాడు. సమాచారం అందుకున్న కుషాయిగూడ పోలీసులు.. ఘటనా స్థలిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీకాంత్ వ్యాపార భాగస్వామే చంపి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

## స్పైస్‌జెట్ విమానానికి తప్పిన ముప్పు

- టేకాఫ్ సమయంలో ఊడిన చక్రం
- ముంబైలో క్షేమంగా దిగిన విమానం

**ముంబై, సెప్టెంబర్ 12 :** ఓ స్పైస్‌జెట్ విమానానికి ఊహించని ప్రమాదం ఎదురైంది. టేకాఫ్ సమయంలోనే విమాన చక్రాల్లో ఒకటి ఊడిపోయింది. అయినప్పటికీ ప్రయాణాన్ని కొనసాగించిన ఆ విమానం ముంబయి విమానాశ్రయంలో సురక్షితంగా దిగింది. దీంతో ప్రయాణికులు సహా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ముందస్తుగా ఎమర్జెన్సీ ప్రకటించిన అధికారులు సంబంధిత చర్యలు చేపట్టారు. విమాన ల్యాండింగ్‌కు సంబంధించి వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గుజరాత్‌లోని కండ్లా నుంచి ముంబయికి క్యూ 400 స్పైస్‌జెట్ విమానం శుక్రవారం మధ్యాహ్నం బయలుదేరింది. ఆ సమయంలో విమానంలో 75 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే, టేకాఫ్ అయిన వెంటనే విమాన చక్రాల్లో ఒకటి రన్‌వేపైనే ఊడిపోయింది. విమానం నుంచి ఏదో వస్తువు పడినట్లు– గుర్తించిన ఎయిర్‌పోర్టు టవర్ కంట్రోల్ అధికారులు.. రన్‌వేపైకి తనిఖీ బృందాలను పంపించారు. విమానం –టైరు అని గుర్తించిన వెంటనే అప్రమత్తమయ్యారు. ముంబయి విమానాశ్రయ అధికారులకు సమాచారం అందించారు. కుడివైపు ఉన్న రెండు–టైర్లలో ఒకటి ఊడిపోయినట్లు– సమాచారం. దీంతో ఎమర్జెన్సీ ప్రకటించిన పైలట్లు–.. సురక్షితంగా దించారు. ఈ ఘటనను విమానయాన సంస్థ ధ్రువీకరించింది. విమానం సొంతశక్తితోనే టెర్మినల్‌కు చేరుకుం దని, ప్రయాణికులు సురక్షితంగా దిగారని వెల్లడించింది.


## ఏపీలో ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు యోచన
### తెలుగు సినిమా గ్లోబల్ అవుతోందన్న పవన్ కళ్యాణ్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 :** తెలుగు సినిమా ఇప్పుడు గ్లోబల్ సినిమా అవుతోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి, సినీనటు–డు పవన్ కల్యాణ్ అన్నారు. దిల్లీ పర్యటనలో భాగంగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా(ఎన్ఎస్‌డీ) కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ఎస్‌డీని చూస్తే మినీ ఇండియాలా దర్శనమిస్తోందని చెప్పారు. తనకు నటన నేర్పిన సత్యానంద్ ఎస్ఎస్‌డీ గురించి గొప్పగా చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. కళలు లేకపోతే సమాజంలో హింస ప్రబలుతుందని వ్యాఖ్యానించారు. ఏపీలో ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామన్నారు. క్యాంపస్ ఏర్పాటుపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తానని తెలిపారు.

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము
- హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 :** భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు–, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, మాజీ ఉప రాష్ట్రపతులనూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, హమీద్ అన్సారీ తదితరులు కూడా హాజరయ్యారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పియూష్ గోయెల్, ధర్మేంద్ర ప్రదాన్ సహా పలువురు కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎన్డీయే కూటమికి చెందిన నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు. ఆర్ఎస్ఎస్, జన్‌సంఘ్ లాంటి సంస్థలతో 16 ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా, 2003 నుంచి 2006 మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజుల పాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జార్ఖండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు.



## ఈ యేడాది చివర్లో భారత్‌కు ట్రంప్

### క్వాడ్ దేశాధినేతల సమావేశాల్లో పాల్గొనే ఛాన్స్

**వాషింగ్టన్, సెప్టెంబర్ 12 :** రష్యా చమురు కొనుగోలు కారణం చూపి ట్రంప్ విధించిన భారీ సుంకాలతో భారత్–అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య సుంకాల వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు– చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ఈ ఏడాది చివర్లో భారత్‌కు వచ్చే అవకాశం ఉంది. ఈ ఏడాది నవంబర్‌లో భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశం ఉన్నట్లు భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ వెల్లడించారు. ఈ సదస్సు కోసం ఆయన ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయని వివరించారు. 2017లో భారత్, జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాలు క్వాడ్ కూటమిని ఏర్పాటు చేశాయి. నాలుగు అగ్రదేశాలతో ఏర్పడిన కూటమి అధినేతలు 2021 సెప్టెంబరు 24న వాషింగ్టన్‌లో తొలిసారి భేటీ– అయ్యారు. ఇక గతేడాది సదస్సుకు అమెరికా ఆతిథ్యం ఇచ్చింది. ఈ సారి క్వాడ్ దేశాధినేతల సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. నవంబరులో న్యూఢిల్లీలో జరగబోయే సదస్సుకు ఆయా దేశాధినేతలు హాజరు కానున్నారు. ఈ కూటమి విదేశాంగ మంత్రుల సమావేశం ఈ ఏడాది జనవరిలో అమెరికాలో జరిగిన విషయం తెలిసిందే.



## కాంగ్రెస్ సభ వాయిదా

**హైదరాబాద్, సెప్టెంబర్ 12 :** కామారెడ్డిలో 15న జరగనున్న సభను టీపీసీసీ వాయిదా వేసింది. భారీ వర్షాల సూచనతో సభను వాయిదా వేసినట్లు తెలిపింది. సభ తిరిగి ఎపుడు నిర్వహిస్తామనేది త్వరలో చెబుతామని ప్రకటించింది. బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి గడ్డ మీద నుంచే రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్న బీజేపీ సర్కారు మీద సమర శంఖం పూరించేందుకు కాంగ్రెస్ సిద్ధమైన సంగతి తెలిసిందే.. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 15న కామారెడ్డిలో భారీ బహిరంగసభ నిర్వహించేందుకు ఏర్పాట్లు– చేస్తోంది. భారీ సభ నిర్వహించడం బీజేపీ మీద ఒత్తిడి తీసుకురావాలని కాంగ్రెస్ నాయకత్వం సన్నాహాలు చేస్తోంది. కామారెడ్డి సభకు కనీసం 2 లక్షల మందిని సమీకరించాలని పార్టీ నాయకులు టార్గెట్ గా పెట్టుకున్నారు. కామారెడ్డి, నిజామాబాద్, రాజన్న సిరిసిల్లా జిల్లాల నుంచి ప్రధానంగా జనాన్ని తరలించాలని భావిస్తు న్నారు. ఈ జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులతో పీసీసీ లీడర్లు జనాలను తరలించే విషయంలో చర్చిస్తున్నారు. కామారెడ్డికి దగ్గరగా ఉండే మండలాలపై ఫోకస్ పెట్టాలని సూచిస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా రానుండడంతో గ్రామ, మండలస్థాయి లీడర్లు కూడా ఉత్సాహం పనిచేసే అవకాశం ఉందని ఆశిస్తున్నారు. ఈ సభకు కాంగ్రెస్ జాతీయ స్థాయి నాయకులు హాజరు కావచ్చునని తెలుస్తోంది. ఈ క్రమంలోనే సభ నిర్వహణ, జన సమీకరణ తదితర అంశాలను పరిశీలించేందుకు ఆదివారం కామారెడ్డిలో సన్నాహక సమావేశం జరిగింది. సభ సక్సెస్ చేసేందుకు ఎలా పని చేయాలో పార్టీ శ్రేణులకు పీసీసీ చీఫ్ మంత్రులు దిశానిర్దేశర చేశారు. అయితే తెలంగాణకు భారీ వర్షాల హెచ్చరికతో సభను వాయిదా వేస్తున్నట్లు టీపీసీసీ ప్రకటించింది.

## పూర్తి కావస్తున్న బతుకమ్మ కుంట పనులు

- ఈసారి అక్కడే బతుకమ్మ ఉత్సవాలకు ప్లాన్
- యాకుతుపురా ఘటనపై బాధ్యులపై చర్యలు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 12 :** బతుకమ్మ కుంట పనులు పూర్తి కావొస్తున్నాయని, త్వరలో సీఎం ఆధ్వర్యంలో బతుకమ్మ కుంట ప్రారంభిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఈసారి బతుకమ్మ పండుగ అక్కడే నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. సున్నం చెరువులో పనులు ఆపమని కోర్టు నుంచి ఎలాంటి ఆర్డర్ రాలేదన్నారు. ఇకపోతే, యాకుత్‌పురాలో ఐదేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తూ ప్రమాదవశాత్తూ మ్యాన్‌హోల్‌లో పడిపోయిన ఘటనపై హైడ్రా స్పందించింది. అయితే, ఘటనను వెంటనే గమనిం చిన బాలిక నాయనమ్మ, స్థానికులు సురక్షితంగా కాపాడారు. హైడ్రా సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో, ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. యాకుత్‌పురా ఘటనపై రాజకీయపరంగా చేసే విమర్శలపై స్పందించనని, భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని తెలిపారు. హైడ్రా వల్లే తప్పు జరిగిందని గుర్తించామని, ఘటనకు బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో ఉన్న మ్యాన్‌హోల్స్‌పై ఆడిట్ చేస్తున్నామన్నారు. మూతలు సరిగా లేని వాటిని గుర్తించి, సంబంధిత ఏజెన్సీకి సెక్రటరీ ద్వారా రిఫర్ చేస్తామని తెలిపారు. జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, హైడ్రా మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేదని, బ్లేమ్ గేమ్ కాకుండా సమన్వయంతో ముందు కెళ్లాల్సి ఉందన్నారు. మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్ ఇన్‌ఛార్జ్ ఈ ఘటనకు బాధ్యుడని, అతనిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆ చుట్టుపక్కల నాలుగు–ఐదు మ్యాన్‌హోల్స్ ఉన్నాయి, అందులో ఒకదాన్ని వాటర్ బోర్డు వారు క్లీన్ చేశారు. అయితే, ఘటన జరిగిన మ్యాన్‌హోల్‌ను హైడ్రా సిబ్బంది క్లీన్ చేశారని వెల్లడించారు. "మంచి చేస్తేనే మా ఖాతాలో వేసుకోవడం కాదు.. తప్పు జరిగినప్పుడు కూడా అంగీకరిస్తున్నాం. ఇతర శాఖలతో చిన్నచిన్న సమస్యలు తప్ప, పెద్ద ఇబ్బందులు లేవు. జీహెచ్ఎంసీ పెద్ద ఆర్గనైజేషన్.. మేము ఎవరిపై పెత్తనం చెలాయించట్లేదు. మా అందరికీ బాస్ ప్రిన్సిపల్ సెక్రటరీ. మా శాంక్షన్ అయిన బడ్జెట్‌లో 3 నెలలదే మాత్రమే రిలీజ్ అయింది. హైడ్రా పోలీస్ స్టేషన్‌లో త్వరలో కేసులు నమోదు చేస్తాం," అని కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

## ఉపరితల ఆవర్తనంతో బంగాళాఖాతంలో అల్పపీడనం

- తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం
- మానేరు వాగులో చిక్కుకుపోయిన ట్రాక్టర్లు
- హైదరాబాద్ మూసీకి వరదపోటు



**హైదరాబాద్, సెప్టెంబర్ 12 :** ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న రెండురోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే వీలుందని పేర్కొంది. ఆదివారం వరకు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపిం ది. ఇవాళ ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. వర్షాల ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో మానేరు వాగు ప్రమాదకరంగా ఉధృతంగా ప్రవహిస్తోంది. శుక్రవారం ఉదయం ఇసుక కోసం వెళ్లిన ట్రాక్టర్లు మానేరు వరదలో చిక్కుకున్నాయి. ఎనిమిది ట్రాక్టర్లు వరదల్లో చిక్కుకోవడంతో భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిల్లపల్లి – ఒడేడ్ గ్రామాల మధ్య గల మానేరు వాగులోకి ఇసుకకోసం వెళ్లిన 8 ట్రాక్టర్లు వరదలో చిక్కుకున్నాయి. మొదట అంతగా వరద లేకపోవడంతో ఇసుకను తవ్వుతూ ఉన్నారు. అయితే ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరగడంతో ట్రాక్టర్లను అక్కడే వదిలేసి డ్రైవర్లు, కూలీలు వెంటనే బయటకు పరుగెత్తారు. ప్రవాహం పెరుగుతుండటంతో పరిస్థితి భయంకరంగా మారింది. వరద ఉధృతికి ట్రాక్టర్లు ఒరిగిపోయిన దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే అక్కడికి చేరుకుని సిబ్బందితో కలిసి సహాయక చర్యలు స్థానిక పోలీసులు చేపట్టారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద పోటెత్తడంతో ఉస్మాన్ సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో జలమండలి అధికారులు గండిపేట జలాశయం ఆరు గేట్లను నాలుగు అడుగుల మేర పైకి ఎత్తి 2652 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న మూసీలోకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలోకి 2000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోందని అధికారులు తెలిపారు. మరోవైపు గేట్లు ఎత్తడంతో మూసీలో వరద ఉధృతి మరింత పెరిగింది. నార్సింగి, మంచిరేవుల మధ్య ఉన్న కల్వర్టుపై నదీ ప్రవాహం కొనసాగుతున్నందున అధికారులు ఇరువైపులా రాకపోకలను నిలిపివేశారు. మూసీలో వరద ప్రవాహం అధికంగా ఉండటంతో మున్సిపల్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారని తెలిపారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ పరిధిలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. న్యాళ చెరువు, ఆకునూరు ఊర చెరువు సహా పలు కుంటలు వరదనీటితో నిండిపోయాయి. దీంతో పలు గ్రామాల్లో పంట పొలాలు నీటమునిగాయి. సోమారంలో ఆదర్శ పాఠశాల పరిసరాలు జలమయమయ్యాయి. అక్కడి వసతి గృహం చుట్టూ మోకాలి లోతు నీరు చేరింది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మండలంలోని బొమ్మకల్ వద్ద కల్వర్టుపై వరద ఉధృతి అధికంగా ఉండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. వెనుకేపల్లి తుమ్మల చెరువు మత్తడి పడుతుండటంతో అటు వైపు రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైదాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై తిరుపతి సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రైతులు పంట పొలాలకు వెళ్లే విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. గురువారం రాత్రి సైదాపూర్‌లో 102 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షానికి వాగులు, కుంటలు పొంగిప్రవహిస్తున్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ గ్రామ పరిధిలోని ఇందిరాసాగర్ నిండుకుండలా మారి అలుగు పోస్తోంది. మజీద్‌పూర్, గుంతపల్లి గ్రామాల మధ్య ఏరులో వరద నీరు ఉరకలేస్తోంది. కల్వర్టు మార్గంగా వరద ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

## డీజిల్‌లో ఐసోబుటనాల్ మిశ్రమం

### ఇందన ధరల దృష్ట్యా ప్రయోగం : కేంద్రమంత్రి గడ్కరీ వెల్లడి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 :** దేశంలో ఇంధన దిగుమతుల ఖర్చును తగ్గించేందుకు ఇథనాల్ కలుపుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇ20 పెట్రోల్ వాడకం గురించి వాహనదారుల్లో ఉన్న అపోహలపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది. అయితే తాజాగా ఇథనాల్‌కు బదులుగా ఐసోబుటనాల్‌ను డీజిల్‌లో కలపనున్నట్లు– కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. డీజిల్‌లో ఇథనాల్‌ను కలిపే ప్రయోగం విజయవంతం కాలేదని.. అందువల్ల దానికి బదులుగా ఐసోబుటనాల్ మెరుగైనది గుర్తించినట్లు చెప్పారు. డీజిల్‌లో ఇథనాల్ మిక్స్ చేసినప్పుడు ఇంజిన్ సమస్యలతో పాటు– కొన్ని సాంకేతిక సమస్యలు వచ్చాయని చెప్పారు. బయోఫ్యూయల్ మిక్సింగ్ విదేశీ కరెన్సీని ఆదాచేయటం తో పాటు భారీ ఫ్యూయెల్ బిల్లుల నుంచి ఉపశమనం కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. పెట్రోల్ లో ఇథనాల్ మిక్సింగ్ పై సోషల్ మీడియాలో తనపై కావాలనే తప్పుడు ప్రచారం కొనసాగించాలని గడ్కరీ ఇటీవల అన్నారు. అవి పూర్తిగా పెట్రోల్ లాబీ స్పాన్సర్ చేసిన పెయిడ్ ప్రచారం అన్నారు గడ్కరీ. ఈ20 ఇంధనానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం రాజకీయంగా ప్రేరేపించబడిందని అన్నారు. ఇథనాల్ వల్ల వాహనాల ఇంజన్లు పాడవుతా యనం పూర్తిగా నిరాధారమైనదిగా కొట్టిపడేశారు. కానీ కొందరు నిపుణులు మాత్రం ఇథనాల్ వల్ల పాత వాహనాల్లో ఇంజిన్లో తుప్పు, రబ్బర్ భాగాలు పడవటం జరుగుతుందని అంటున్నారు. మైలేజ్ కూడా దెబ్బతింటు–దని చెబుతున్నారు. ప్రస్తుతం డీజిల్ విషయంలో ఐసోబుటనాల్ కలపాలనుకో వటానికి కారణం అందులో ఇథనాల్ కంటే ఎక్కువ ఎనర్జీ ఉడటమే. డీజిల్‌లో కలిపినప్పుడు ఇంజిన్ పనితీరు మెరుగుపడి కాలుష్యం కూడా తగ్గినట్లు– గుర్తించారు. ఇథనాల్ మాదిరిగానే ఐసోబుటనాల్ కూడా చెరకు, మొక్కజొన్న వంటి పంటల నుంచి తయారు చేస్తారు. ఇక్కడ అసలు సమస్య ఏంటంటే ఐసోబుటనాల్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడమే. దీని శుద్ధికి కర్మాగారాలకు నూ టెక్నాలజీ అవసరం ఉందని తెలుస్తోంది.

## రెండు ప్రధాన రైల్వే లైన్లను రేవంత్‌రెడ్డి విస్మరించారు : వినోద్ కుమార్



**హైదరాబాద్:** హైదరాబాద్ నుంచి అమరావతికి గ్రీన్‌ఫీల్డ్ రహదారి ఏపీ విభజన చట్టంలో ఉందని భారత రాష్ట్ర సమితి మాజీ ఎంపీ వినోద్‌కుమార్ అన్నారు. రెండు ప్రధాన రైల్వే లైన్లను సీఎం రేవంత్‌రెడ్డి విస్మరించారని చెప్పారు. ఆదిలాబాద్ పట్టణానికి రైళ్లో వెళ్లాలంటే మహారాష్ట్ర మీదుగా వెళ్లాల్సి వస్తోందని, నిజాం కాలంనాటి రైల్వే లైనే ఇప్పటికీ ఉందని చెప్పారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు ఆదిలాబాద్, నిర్మల్, ఆర్మూర్ రైల్వే కోసం సర్వే, డీపీఆర్ సిద్ధం చేయించినట్లు గుర్తు చేశారు. హుజూరాబాద్ మీదుగా కరీంనగర్ నుంచి కాజీపేటకు రైల్వే లైన్‌పై చర్చించలేదని, ఈ రైల్వే లైన్‌లో కొత్త లింకులు కలిపితే.. ఉత్తర తెలంగాణ పది జిల్లాలకు రైల్వే కనెక్టివిటీ వస్తుందని చెప్పారు. ఈ రెండు రైల్వే లైన్లపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టాలన్నారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే జీఎంకు కూడా లేఖ రాసినట్లు తెలిపారు.

## గ్రూపు -1 అభ్యర్థులు తెలంగాణ భూమి పుత్రులు

- బూర నర్సయ్య గౌడ్



**హైదరాబాద్:** గ్రూప్–1 అభ్యర్థులు తెలంగాణ భూమి పుత్రులని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ సర్కార్ ఒక్కసారి పరీక్ష నిర్వహించి పేపర్ లీక్ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 21 నెలలు అవుతున్నా గ్రూప్ 1 ఉద్యోగాలు భర్తీ చేయలేదని ఆక్షేపించారు. సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. గ్రూప్–1 పరీక్షను తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేదంటే మిలియన్ మార్చ్ తరహాలో ఉద్యమిస్తామన్నారు. రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే యూపీఎస్సీ, ప్రధాని మోదీని ఆదర్శంగా తీసుకోవాలని హితవుపలికారు. " జాబ్ క్యాలెండర్‌కు పాతరేశారా? నిరుద్యోగులకు ఇస్తామన్న నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి మర్చిపోయారా? రూ.10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. యూనివర్సిటీలను ఇంటిగ్రేటెడ్ స్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పి.. ఇంటర్మీడియట్ స్థాయికి దిగజార్చారు." అని నర్సయ్యగౌడ్ విమర్శించారు.

## నేపాల్‌లో దారుణ ఘటన

- హోటల్‌కు నిప్పు పెట్టిన దుండగులు
- యూపికి చెందిన మహిళ మృతి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 :** పొరుగు దేశం నేపాల్ లో జడ్ జనరేషన్– యువత నిర్వహిస్తున్న ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. ఆర్మీ కంట్రోల్ లోకి తీసుకున్న తర్వాత పరిస్థితులు కాస్త చక్కబడినట్లే కనిపించినా.. అక్కడక్కడ నిరసనకారులు పేట్రేగిపోతున్నారు. నిరసనల్లో భాగంగా ఒక హోటల్ కు నిప్పు పెట్టడంతో.. భారత్ కు చెందిన మహిళ చనిపోవడం దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ కు చెందిన రాజేశ్ గోలా అనే 57 ఏళ్ల మహిళ చనిపోయింది. టూర్ కు వెళ్లిన కుటుంబం హయత్ రెజెన్సీలో ఉండగా ఆందోళన కారులు నిప్పు పెట్టారు. హోటల్ మంటల్లో చిక్కుకోవడంతో దూకి పారిపోయే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయినట్లు– ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. మంటలు పూర్తిగా వ్యాపించడంతో భయంతో ఒక్కసారిగా బిల్డింగ్ మీది నించి జంప్ చేసింది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమె భర్త రాంవీర్ సింగ్ గోలా ఆమెను ఖాట్మండులోని త్రిభువన్ యూనివర్సిటీ ఆస్పత్రికి తరలించాడు. అప్పటికే ఆమె చనిపోయినట్లు– వైద్యులు ప్రకటించారు.

# దేశాన్ని దారిలో పెట్టాల్సిన బాధ్యత యువతదే!



ఒకప్పుడు జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతలదే హవాగా ఉండేది. ఇప్పుడు అంతగా కనిపించడం లేదు. ముఖ్యంగా తెలుగు వారు జాతీయ రాజకీయాల్లో అరుదుగా ఉన్నారు. క్రమంగా ఒక్కొకరే కనుమరుగు అవుతున్నారు. కొత్త తరం రావాల్సి ఉన్నా రావడంలేదు. యువత రాజకీయాల్లో రాణించాల్సి ఉంది. దేశం అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ కొత్త తరాన్ని ఆహ్వానించాలి. రాజకీయాల్లో కూడా రిజర్వేషన్లు రావాలి. రిజర్వేషన్లు వస్తేనే పదవులు పట్టుకుని వేలాడుతున్న వారి స్థానంలో కొత్త రక్తం వస్తుంది. సర్పంచ్ నుంచి, ఎమ్మెల్యేలు, ఎంపిలకు కాలపరిమితి విధించుకోవాల్సి ఉంది. దేశం మూస పద్దతిలో నడవడం వల్లనే బంగ్లాదేశం, నేపాల్‌లో తిరుగుబాట్లు వచ్చాయి. నేపాల్‌లో యువతే ముందుకు కదిలింది. రాజకీయ స్వార్థంతో తీసుకున్న నిర్ణయాలను నిరసించడం ద్వారా దేశాన్ని కదిలించారు. దేశం ఏదైనా పదవీకాంక్షతో చేస్తున్న రాజకీయాల వల్ల ఆ దేశం పురోగమించడం లేదు. మనదేశంలోనూ ఇలాంటి సమస్యలే ఉన్నాయి. వీటిని నిలదీయాల్సి ఉంది. అందువల్ల యువతరం కొత్త ఆలోచనలతో రాజకీయాల్లో అడుగు పెట్టాల్సి ఉంది. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, పర్వతనేని ఉపేంద్ర, సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్ రెడ్డి లాంటి నేతల మరణం తరవాత అంతగా ప్రభావితం చేయగలిగిన నేతలు రావడం లేదు. వెంకయ్యనాయుడు పదవీ విరమణ తరవాత రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో తెలుగువారి పాత్ర అంతకంతకూ కనుమరుగు అవుతోంది. ముఖ్యంగా జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి పాత్ర లేకుండా పోతోంది. పూర్వపు ఎన్‌డిఎలో చంద్రబాబు నాయుడు కన్వీనర్‌గా బాగానే రాణించారు. ఒకప్పుడు ప్రధాని, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగిన నేతలు ఇప్పుడు అక్కడ కనిపించడం లేదు. చక్రం తిప్పే స్థాయి నుంచి ..ఇప్పుడంతా తెరమరుగు అవుతూ వచ్చారు. గతేడాది సీతారాం ఏచూరి మరణం, మొన్నీ మధ్యనే వయోభారంతో సురవరం సుధాకర్ రెడ్డిల మరణంతో జాతీయస్థాయి-ంలో నిలువగలిగిన నేతలు లేకుండా పోయారు.

జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఎర్రసూరీడు ఏచూరీ కూడా అస్తమించి ఏడాది కావస్తోంది. ఇంతకాలం ఓ తెలుగు నేత ఉన్నాడన్న ధీమా ఉండేది. చిమ్మ చీకటిలో మిణుమిణుకుమంటూ కనిపించే మిణుగురు పురుగులా సీతారం ఏచూరీ కనిపించేవారు. ఆయన జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఒకప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ, నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావు, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి ఉద్దండులు జాతీయ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. తరవాత జైపాల్ రెడ్డి, విద్యాసాగర్ రావు, వెంకయ్యనాయుడు, సురవరం సుధాకర్ రెడ్డి, సీతారాం ఏచూరిలు కనిపించేవారు. ఇప్పుడు ఒక్కొక్కరే అదృశ్యమవుతూ వచ్చారు. ఉపరాష్ట్రపతి పదవి విరమణ తరవాత వెంకయ్య నాయుడు కూడా జాతీయ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కరీంనగర్‌కు చెందిన సిహెచ్ విద్యాసాగర్ రావు కూడా గవర్నర్ పదవి తరవాత ఇంటికే పరిమితం అయ్యారు. సురవరం సుధాకర్ రెడ్డి కూడా సిపిఐ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నాక, ఇటీవలే మరణించారు. నిజానికి కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో కొనసాగివుంటే మంచి నేతగా రాణించేవారు. ఆయన కూతురు కవితను జాతీయ రాజీయాల్లో కొనసగించినా ఆమె మంచి పట్టు సాధించేవారు. ఎందుకంటే కవిత మంచి ఇంగ్లీష్, హిందీ, ఉర్దూలలో మాట్లాడగలిగే సత్తా ఉన్న నేత. కానీ కెసిఆర్ ఎందుకనో ఆ వైపుగా ఆలోచించలేదు. ఇవాళ ఆమె ఢిల్లీ రాజకీయాల్లో ఉండివుంటే బిఆర్‌ఎస్‌కు ఇప్పుడీ దుర్గతి పట్టివుండేది కాదు. కెసిఆర్ స్వార్థ, కుటుంబ రాజకీయాల్లో పడిపోవడం వల్ల తనకున్న అవకాశాలను కోల్పోయారనే చెప్పాలి. తెలంగాణ సాధించిన తరవాత కుటుంబ రాజకీయాలను పక్కన పెట్టివుటే కెసిఆర్ అద్భుతంగా రాణించే వారు. భాషాపటిమ, వాక్చాతుర్యం కూడా అద్భుతంగా ఉన్న నేతగా కెసిఆర్ దేశ ప్రజలకు సుపరిచితం.కుటుంబ రాజకీయాలతో ఆయన తనకున్న ఇమేజ్‌ను దెబ్బ తీసుకున్నారు. లేకుంటే జాతీయ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగేవారు. నిబద్ధ రాజకీయాలు నడపకుంటే రాణించడం కష్టం. నిజాయితీ కూడా చాలా ముఖ్యం. అది లేకుంటే ఎంతటివారైనా కాల ప్రవాహంలో కొట్టుకు పోతారు. కెసిఆర్ తనయ కవిత కూడా మంచి వక్త. ఎంపిగా ఆమె బాగా రాణించారు. కానీ లిక్కర్ స్కామ్ ఆమె రాజకీయ ప్రస్థానంపై బురద జల్లింది. ఆ మరకను చెరిపేసుకోవడం అసాధ్యం. దీంతో ఆమె కూడా ఇక రాణించడం కష్టం.

జాగృతి పేరుతో ఆమె రాజకీయాలు చేస్తున్నా..తెలంగాణలో ఆ కుటుంబం మొత్తం అవినీతి పంకిలంలో మునిగిన కారణంగా వారిని నమమడం కూడా కష్టమే. మొత్తంగా ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో తెలుగువారు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని పూడ్చాల్సిన బాధ్యత మనపైనే ఉంది. జాతీయ రాజకీయాల్లో మనపాత్ర లేకుంటే ఉత్తరాది వారి పెత్తనం సాగనుంది. ఇప్పటికే బిజెపిలో కేవలం గుజరాత్ పెత్తనమే సాగుతోంది. దేశంపై వారిద్దరే అజమాయిషీ చెలాయిస్తున్నారు. అమిత్ షాకు ఇంగ్లీష్ అంతగా వచ్చినట్లు ఎక్కడా చూడలేదు. కానీ హోంమంత్రిగా నెట్టుకు వస్తున్నారు. జాతీయ రాజకీయాల్లో రాణించాలంటే హిందీ, ఆంగ్లంపై పట్టుతో ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే దేశ రాజకీయాలను ఔపోసన పట్టాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. వాటిపై పోరాటం చేసే సత్తా ఉండాలి. అప్పుడే రాణించగలరు. తెలుగుదేశం నుంచి కేంద్ర విమానాయన మంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్మోహన్ నాయుడు కొంత లోటు పూడ్చే అవకాశాలు లేకపోలేదు. అయితే పార్టీ ఆయనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినప్పుడే ఇది సాధ్యం. ఎందుకంటే రామ్మోహన్ నాయుడు కూడా బాగా చదువుకున్న వాడే కాకుండా యువకుడు. చంద్రబాబు ఆయనకు బాగానే ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇంగ్లీష్, హిందీలపై బాగా పట్టు సాధించారు. సమస్యలపై అవగాహన ఉంది. అనర్గళంగా మాట్లాడే స్వభావం ఉంది. పార్లమెంటులో చర్చల్లో ఆయన బాగా రాణిస్తున్నారు. ఢిల్లీ స్థాయిలో పార్టీ వ్యవహారాల్లో కూడా రామ్మోహన్ నాయుడును ప్రోత్సహిస్తే తెలుగుదేశం పార్టీకి మంచి బలం లభించగలదు. తెలంగాణ కు చెందిన కెఆర్ సురేశ్ రెడ్డి కూడా మంచి వక్త. హిందీ, ఇంగ్లీష్‌లలో కూడా ఆయన దిట్ట. కానీ బిఆర్‌ఎస్ ఆయన వాణిని వినియోగంచు కోవడం లేదు. ఇకపోతే దక్షిణాదికే వస్తే...నిర్మలా సీతారామన్ కూడా మంచి వక్త. సమస్యలపై అవగాహన ఉన్న నేత. ఆంగ్లం, హిందీల్లో బాగా పట్టుంది. అయితే ఆమె కేవలం రబ్బర్ స్టాంప్ రాజకీయాలకు అలవాటు పడ్డారు. పార్టీ లైన్ కన్నా, మోడీ లైన్‌లోనే ఆమె మసలుకోవాల్సి ఉంది. ఈక్రమంలో యువత రాజకీయాల్లో రావడానికి మంచి అవకాశం ఉంది. అందుకు ప్రస్తుతం ఖాళీ కూడా ఉంది. దీనిని పూడ్చగలిగే సత్తా ఉన్న నేతలు ముందుకు సాగితే మంచిది.

# సమకాలీన రాజకీయాల్లో సమున్నత నేత

- దేశం కోసం పరితపించిన సీతారాం ఏచూరి
- ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళి



**హైదరాబాద్, సెప్టెంబర్ 12 :** సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మరణించి అప్పుడే ఏడాది పూర్తైంది. గత ఏడాది సెప్టెంబర్ 12న మరణించిన ఏచూరి జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఆయన పోయిన ఏడాది లోపే ఇటీవల సిపిఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కూడా వయోభారంతో కన్నుమూశారు. కాని సీతారం మాత్రం అనూహ్యంగా మ-రణించారు. ఇకపోతే సీతారాం ఏచూరి మరణం తెలుగువారికి తీరని లోటు. నిబద్ధ రాజకీయాలకు ఆయన పెట్టింది పేరు. అహంకారం కనిపించని మృదుస్వభావిగా జాతీయ రాజకీయాల్లో రాణించారు. సిపిఎం లాంటి పార్టీకి సారథిగా ఉండటం ఎలాంటి చిన్న విషయం కాదు. సమకాలీన రాజకీయాల్లో మంచి పట్టు ఉండడంతో పాటు, పలు భాషల్లో ప్రావీణ్యం సంపాదించడం, ముక్కుసూటిగా మాట్లాడడం, అవసరమైనంత మేరకే మాట్లాడడం ద్వారా జాతీయ రాజకీయాల్లో ఏచూరి తనదైన ముద్ర వేశారు. జీవితంలో ఆయన ఎక్కడా రాజీపడలేదు. దేశ సమస్యలపై పోరాటం విషయంలో ఆయన రాజీలేని ధోరణితోనే రాజకీయాలు సాగించారు. సంకీర్ణ రాజకీయాల్లో సిపిఎం నిర్వహించిన పాత్ర ఎనలేనిది. దానిని ఏచూరి మరింతగా ముందుకు తీసుకెళ్లారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం కాంగ్రెస్ నేత పి. చిదంబరంతో కలిసి కనీస ఉమ్మడి కార్యక్రమం ముసాయిదా రూపొందించారు.

## సంకీర్ణ కూటమి నిర్మాణంలో క్రియాశీలక పాత్ర

2004లో యూపీఏ ప్రభుత్వం ఏర్పాటులో సంకీర్ణ కూటమి నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం ఆయన అలుపెరిగని పోరాటం చేశారు. 'భిన్నత్వంలో ఏకత్వం' అనే సిద్ధాంతాన్ని విశ్వసించారు. దేశంలో ఎక్కడ హింస జరిగినా దానికి వ్యతిరేకంగా గళం విప్పే వారు. పార్టీ అంతర్జాతీయ విభాగానికి ఏచూరి నేతృత్వం వహించారు. పలు సోషలిస్ట్ దేశాల్లో పార్టీ మహాసభలు జరిగినప్పుడు సౌహార్ధ ప్రతినిధిగా ఆయన హాజరయ్యేవారు. ఏచూరి 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అనేక కీలక అంశాలను పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లే వారు. ముఖ్యమైన విషయాలపై ప్రశ్నలు సంధించేవారు. పార్లమెంట్ సమావేశాలకు తరచూ అంతరాయం కలుగుతున్నదంటూ పాలకపక్షం విమర్శలు చేసినప్పుడు, "సమావేశాలకు ఆటంకం కలిగిస్తున్నారని ప్రతిప క్షాలను నిందించడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పించుకోదు" అని బదులిచ్చారు. పార్లమెంట్‌ను అడ్డుకోవడం ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన ప్రక్రియ అని చెప్పారు. భారత్-అమెరికా అణు ఒప్పందం కోసం సంప్రదింపులు జరుగుతున్న సమయంలో, దానికి తమ పార్టీ విధించిన అన్ని షరతులను ఏ చూరి రాజ్యసభలో ప్రస్తావించారు. జెఎన్‌యూ విద్యార్థిగా ప్రస్థా నం ప్రారంభించిన సీతారం ఏచూరి, సిపిఎం పార్టీకి ప్రధాన కా ర్యదర్శిగా అద్వితీయమైన భూమిక పోషించారు. భారత రాజకీయాల్లో తనకంటూ ఓ పేజీని లిఖించుకున్నారు. ఆయన పాత్ర చిరస్మరణీయమైనది. ఏచూరి తెలుగువాడు కావడం మనకు గర్వకారణం.

# జిల్లాల్లో కదులుతున్న బీఆర్‌ఎస్ పునాదులు

## ఆజ్యం పోస్తున్న కాషాయ నేతలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 12 :** పలు జిల్లాల్లో గులాబీదళం, టీఆర్‌ఎస్ లో (ఇప్పటి బీఆర్‌ఎస్) అసంతృప్తి జ్వాలలు కనిపిస్తున్నాయి. పైకి కనిపించనంతగా నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. పార్టీ అగ్రనేతల అవినీతి కారణంగా దాని పతనం స్పష్టంగా కనిపిస్తోంది. కాళేశ్వరం, ఫార్ములా రేస్, గొర్రెల కుంభకోణం, చెరువులు, మిషన్ భగీరథ ఇలా అన్ని కేసుల గురించి చర్చ గ్రామస్థాయిలో జోరుగా సాగుతోంది. నిప్పులేనిదే పొగరాదన్నట్లు పరిస్థితి కొనసాగుతోంది. దీనికితోడు, ఇక్కడ బీజేపీ చాపకింద నీరులా మెల్లగా ఆజ్యం పోస్తోంది. అసంతృప్త నేతలను బుజ్జగిస్తోంది. ఈ అవినీతి పార్టీలో ఉంటూ సమాధానం చెప్పుకోలేని స్థితిలో కిందిస్థాయిలోని నేతలు అపసోపాలు పడుతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే, బీఆర్‌ఎస్‌పై అవినీతి బురద స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో పార్టీలో రెండో శ్రేణి నాయకత్వం కొంత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. బీఆర్‌ఎస్‌లో మంత్రులు, మాజీ మంత్రులు అసంతృప్తి రాగం వినిపిస్తున్న నేపథ్యంలో, ఇది జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కేసీఆర్ గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన జోగు రామన్న... మంత్రిపదవి కోల్పోయిన తర్వాత పెద్దగా చురుకుగా లేరు. తొలిదశలో ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి నిర్మల్ ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డికే మాత్రమే అవకాశం లభించింది. ఇప్పటికే ఇంద్రకరణ్, వేణుగోపాలాచారి బీఆర్‌ఎస్‌ను వీడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై బీజేపీ వర్గాలు కన్నేసినట్లు సమాచారం. పదవులు లేకుండా, ప్రాధాన్యం లేకుండా ఉన్న నేతలపై బీజేపీ నేతలు దృష్టి సారించారని సమాచారం. పలు జిల్లాల్లో బీసీలకు టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్నా లేకపోయినా పదవులు దక్కకపోవడంతో పలువురు నేతలు అసంతృప్తితో ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. గులాబీ కోటలో ముళ్లు గుచ్చుకుంటున్నాయి. కొందరు మెల్లగా స్వరం పెంచుతున్నారు. బీజేపీ గాలం వేస్తోందన్న భయాలు ఉన్నాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి జ్వాలలు ఎప్పుడైనా దహించే ప్రమాదం లేకపోలేదు. రాజకీయా లు ఎల్లప్పుడూ ఒకేలా ఉంటాయని అనుకోవడం సరికాదని పలువురు చెబుతున్నారు. మొత్తంగా ఈ పరిస్థితిని బీజేపీ జాగ్రత్తగా గమనిస్తోంది. ఈ నేపథ్యంలో పలువురు బీఆర్‌ఎస్ సీనియర్ నేతలు పార్టీని వీడతారని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. దీంతో కొందరు నేతలు మీడియా ముందు వచ్చి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. అలాగే మాజీ మంత్రి రాజయ్య కూడా కడియం శ్రీహరిని లక్ష్యంగా చేసుకొని తన అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తం చేశారు. ఇప్పటికే బాహాటంగా విమర్శలు చేశారు. మొత్తంగా గులాబీ కోటలో ఏదో జరుగుతుందన్న ప్రచారం ఊపందుకుంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పనిచేసినతో పాటు, పార్టీకి నమ్మిన బంటులుగా ఉన్న పలువురు నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నది నిజం. పార్టీ కోసం ఎంత చేసినా పక్కన పెట్టిపారేస్తున్నారని వారి అనుచరులు వాపోతున్నారు. ఇప్పటికి బీఆర్‌ఎస్‌లో అసంతృప్త నేతల వ్యవహారం జిల్లాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎప్పుడేం జరుగుతుందో చెప్పలేమని అంటున్నారు. బీజేపీ నేతలు మాత్రం కాచుకుని కూర్చున్నారు. ఇకపోతే, అవినీతి కేసుల్లో కేటీఆర్, హరీశ్‌రావు అరెస్టయితే పరిస్థితి మరింత తారుమారు కావచ్చని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



# మసాలా జోడించారు..

## కంగనా రనౌత్ పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ :** బాలీవుడ్ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తనపై నమోదైన పరువు నష్టం కేసును కొట్టేయాలంటూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మోహతాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. ఈసందర్భంగా ధర్మాసనం కంగనాపై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ఇది కేవలం రీట్వీట్ కాదు.. దీనికి మసాలా జోడించారు' అంటూ ధర్మాసనం ఆమెపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలోనే ఆమె పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపింది. ఈ కేసుకు సంబంధించిన వ్యాజ్యాన్ని కొట్టివేసేందుకు ఇటీవల హైకోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా 2020-21 దేశ రాజధానిలో రైతులు పెద్దఎత్తున నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మహీందర్ కౌర్ అనే 73ఏళ్ల మహిళపై కంగనా వివాదాస్పద వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా షాహీన్‌బాగ్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించిన బిల్కిస్ బానో, రైతు ఉద్యమంలో పాల్గొంటున్న మహీందర్ కౌర్ ఇద్దరూ ఒకటేనంటూ తాను చేసిన ఒక పోస్టును కంగనా రీ ట్వీట్ చేశారు. ఈ క్రమంలో మహీందర్ కౌర్ ఫిర్యాదు మేరకు కంగనాపై కేసు నమోదైంది.

# సుప్రీంకోర్టు ప్రాంగణంలో ఫొటోలు, రీల్స్‌పై నిషేధం



**న్యూఢిల్లీ :** సుప్రీంకోర్టు ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్‌లో ఫొటోలు, రీల్స్ చేయడం, వీడియోలు తీయడంపై సర్వోన్నత న్యాయస్థానం నిషేధం విధిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. సెప్టెంబరు 10న జారీచేసిన ప్రకటనలో మీడియా సిబ్బంది ఇంటర్వ్యూలు, వార్తలకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాలను కేవలం భద్రతా ప్రమాణాలకు అనుగుణమైన జోన్‌లో మాత్రమే నిర్వహించాలని సుప్రీం కోర్టు పేర్కొంది. కోర్టు ప్రాంగణంలో అధికారిక వినియోగానికి మినహా, వీడియోగ్రఫీ, రీల్స్ చేయడానికి, ఫొటోలు తీయడం కోసం ఉపయోగించే ఫోన్స్, కెమెరా, ట్రైపాడ్, సెల్ఫీ స్టిక్ వంటి పరికరాలను న్యాయస్థానం నిషేధించింది. "ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై బార్ అసోసియేషన్ లేదా రాష్ట్ర బార్ కౌన్సిల్ తగిన చర్యలు తీసుకోవాలి. మీడియా సిబ్బంది, నిబంధనలను అతిక్రమిస్తే ఆ మీడియాకి నెల పాటు ప్రాంగణంలోకి అడుగు పెట్టకుండా ఆదేశాలు ఇవ్వవచ్చు. కోర్టు సిబ్బంది లేదా రిజిస్ట్రీ, సంబంధిత ఉన్నత అధికారులు ఉల్లంఘనలకు పాల్పడితే తీవ్రంగా పరిగణిస్తూ.. వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటాం" అని సర్క్యులర్‌లో పేర్కొంది. హై సెక్యూరిటీ జోన్‌లో సిబ్బంది, న్యాయవాదులు లేదా ఇతరులు ఫొటోలు లేదా వీడియోలు తీయకుండా నిరోధించే హక్కు భద్రతా సిబ్బందికి ఉంటుందని జారీ చేసిన సర్క్యులర్‌లో పేర్కొంది.




# పాక్ ఫేక్ బుద్ధి మారేదెప్పుడో..

## 'ఆపరేషన్ సిందూర్'పై ఇంకా దుష్ప్రచారమే

**న్యూఢిల్లీ :** భారత్‌కు వ్యతిరేకంగా రచిస్తున్న కుట్రలు ప్రపంచం ముందు బట్టబయలవుతున్నా.. పాకిస్థాన్ తన వంకర బుద్ధిని మాత్రం మార్చుకోవడంలేదు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పెద్దఎత్తున దుష్ప్రచారానికి తెరలేపిన పాకిస్థాన్.. ఇంకా దాన్ని కొనసాగిస్తూనే ఉంది. పాకిస్థాన్, దాని అనుకూల సోషల్ మీడియా ఛానెళ్ల వేదికగా భారత్‌పై విషం చిమ్ముతోంది. ఏఐ జెనరేటెడ్ నకిలీ వీడియోలతో ప్రజల్ని తప్పుదోవ పట్టించే దుష్ట ప్రయత్నాలు చేస్తోంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రవాదుల పీచమణిచేందుకు భారత్ సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు నష్టం వాటిల్లినట్లుగా భారత ఆర్మీ చీఫ్‌లు, సైనిక అధికారులు మాట్లాడుతున్నట్టు చిత్రీకరించిన ఏఐ నకిలీ వీడియోలను విస్తృతంగా షేర్ చేస్తోంది. అదే పనిగా పాకిస్థాన్ భారత్‌పై కొనసాగిస్తున్న ఫేక్ ప్రచారం పట్ల ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేస్తోన్న పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం.. తాజా దుష్ప్రచారంపైనా స్పందించింది. ఈ నకిలీ వీడియో సామాన్య ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా ఉందని, ఇలాంటి ఫేక్ వీడియోలను ఎవరూ షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేసింది. ఏవైనా అనుమానిత కంటెంట్‌ను గుర్తిస్తే పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం వాట్సప్ నంబర్ 8799711259కు లేదా, factcheck@pib.gov.inకు మెయిల్ ద్వారా పంపాలని సూచించింది.

# సిగ్నల్ యాప్‌లో చాట్.. సూసైడ్ జాకెట్లు

## ఉగ్ర కుట్ర కేసులో కీలక విషయాలు



**న్యూఢిల్లీ :** దేశంలో భారీ పేలుళ్లకు ముష్కరులు పన్నిన ఉగ్ర కుట్రను భగ్నం చేసి.. ఉగ్రముఠాతో సంబంధం ఉన్న ఐదుగురిని దిల్లీ పోలీసులు ఇటీవల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వీరిని విచారించిన పోలీసులు పలు కీలక విషయాలను వెల్లడించారు. వీరు భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు వ్యూహరచన చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. నిందితులు దేశంలోని కొంతమంది నేతలను లక్ష్యంగా చేసుకొని.. ఆత్మాహుతి దాడుల కోసం సన్నద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. దీనికోసం ఆత్మాహుతి జాకెట్లు, బాంబులు సైతం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. వీరితో దాదాపు 40మంది క్రియాశీల ఉగ్ర సభ్యులు నిరంతరం చర్చలు జరుపుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అయితే ఈ చర్చలకు సంబంధించిన విషయాలు బయటకు రాకుండా సిగ్నల్, ఇతర చాటింగ్ యాప్‌లను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.

వీరందరికీ రసాయన ఆయుధాల తయారీలో నైపుణ్యం ఉందని అధికారులు పేర్కొన్నారు. పాకిస్థాన్ ముష్కర ముఠాల హ్యాండ్లర్ల సూచనలతో మన దేశంలో పని చేస్తున్నారన్నారు. సాధారణ సమయాల్లో ప్రజల మధ్యలోనే స్లీపర్ సెల్స్‌గా ఉంటూ.. ఆయుధాలను, బాంబులను ఉగ్ర ముఠాలకు సరఫరా చేస్తున్నారన్నారు. యువత ఉగ్రవాదం వైపు మళ్లేలా మతతత్వ ప్రసంగాలతో వారిని రెచ్చగొడుతున్నారని పేర్కొన్నారు. ఐసిస్ స్లీపర్ సెల్ విభాగంతో వీరికి సంబంధాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఉగ్రవాదుల నుంచి పెద్ద మొత్తంలో ఐఈడీ బాంబుల తయారీకి వాడే ముడిపదార్థాలు, పలురకాల పరికరాలు, పిస్టల్, ల్యాప్‌టాప్‌లు, మాస్కులు, సెల్‌ఫోన్లు, నగదు, హైడ్రోక్లోరిక్, నైట్రిక్ ఆమ్లాలు, సల్ఫర్ పౌడర్, వైర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దేశంలో భారీ పేలుళ్లకు ముష్కరులు పన్నిన ఉగ్ర కుట్రను దిల్లీ పోలీసులు భగ్నం చేశారు. కేంద్ర సంస్థల సమన్వయంతో పలు రాష్ట్రాల్లో దాడులు నిర్వహించిన పోలీసులు ఉగ్రముఠాతో సంబంధం ఉన్న ఐదుగురిని బుధ, గురువారాల్లో అరెస్ట్ చేశారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న డానిష్ (23)ను ఝార్ఖండ్‌లోని రాంచీలో పట్టుకున్నారు. మిగిలిన నిందితుల్లో ముంబయికి చెందిన అఫ్తాబ్, సుఫీయాన్‌లను దిల్లీలోను.. హుజైఫా యామన్‌ను తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా బోధన్‌లోను.. ఖమ్రాన్ ఖురేషీని మధ్యప్రదేశ్‌లో అరెస్ట్ చేశారు. ముష్కరులు భారీ ఉగ్రదాడికి ప్రణాళిక వేస్తున్నారన్న నిఘావర్గాల సమాచారంతో దేశవ్యాప్తంగా 6 నెలలుగా దిల్లీ ప్రత్యేక పోలీస్ విభాగం తనిఖీలు నిర్వహించింది.



## మహిళలు ఆత్మ విశ్వాసంతో వ్యాపారవేత్తలుగా ఎదగాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** మహిళలు ఆత్మవిశ్వాసంతో వ్యాపారవేత్తలుగా ఎదగాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వీ హబ్ ఆధ్వర్యంలో జిల్లా స్వయం సహాయక సంఘాలు, మహిళా పారిశ్రామికవేత్తలకు ర్యాంప్ వుమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. బ్యాంకుల ద్వారా ప్రతి సంవత్సరం పెద్ద మొత్తంలో రుణాలు అందించడం జరుగుతుందని, మహిళలు పొందుతున్న రుణాలచే ఆర్థికంగా ఎదిగేందుకుగాను, కుటుంబాల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సదుద్దేశంతో వెబ్ హబ్ ద్వారా వ్యాపారాలు చేసుకునే విధంగా శిక్షణతో పాటుగా మెలకువలను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాల ద్వారా ఉత్పత్తి రంగంలో రాణించి, తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఆదాయాన్ని సమ కూర్చుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో వ్యాపారాలు చేసుకుంటూ ముందుకు వెళ్తూ గౌరవంగా బతికేలా తమ చొరవ చూపాలని ఆయన సూచించారు. డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ... మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా సంవత్సరానికి 610 కోట్ల రూపాయల రుణాలు అందించడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకొని మహిళలు వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు. వరల్డ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ శిక్షణ ద్వారా మహిళలలు వ్యాపారాలు నిర్వహించుకొని ఆదాయపరంగా ఎదిగేందుకు ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని ఆయన తెలిపారు. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పారిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. వీ హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ మాట్లాడుతూ... టెక్స్ టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పత్తుల తయారీ, హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ, పరిశ్రమల శాఖ జిఎం మహేశ్వర్, వీ హబ్ ప్రాజెక్ట్ మేనేజర్ తాజ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్, అడిషనల్ డిఆర్డిఓ నర్సింలు, మెప్మ పీడి రవి కుమార్, డిపిఎం కొమరయ్య, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జానకి, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం జిల్లా బ్యూరో రాజముద్ర న్యూస్ సెప్టెంబర్ 12 :** త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. ఫైర్ అలారం పరిశీలించారు. అగ్నిమాపక యంత్రాలు కండీషన్ పర్యవేక్షణ చేయాలన్నారు. మొదటి అంతస్తులో స్లాబ్ ను పరిశీలించి, నీరు నిల్వకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. వర్షపు నీరు ఎక్కడ నిల్వ వుండొద్దని, పడ్డ నీరు వెంటనే వెళ్లిపోయేలా డ్రైయినేజి వ్యవస్థ ఉండాలన్నారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సి.పి.ఐ.(ఎం.) పార్టీ ప్రతినిధి ఎస్. నవీన్ రెడ్డి, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బిఎస్ పి పార్టీ ప్రతినిధి సిహెచ్. నాగేశ్వరరావు,అధికారులు, తదితరులు ఉన్నారు.

## దేశాన్ని వీడండి

### పాకిస్థాన్ దంపతులను ఆదేశించిన జమ్మూకశ్మీర్ హైకోర్టు



**జమ్మూకశ్మీర్ :** నిజాలు దాచి, అక్రమం గా భారత్‌లో ఉండాలనుకున్న పాకిస్థాన్ దంపతులకు జమ్మూకశ్మీర్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ క్రమం లో వారు దేశాన్ని వీడాలని కోర్టు ఆదేశించింది. అసలేం జరిగిందంటే.. 1988లో పాకిస్థాన్‌కు చెందిన మహమ్మద్ ఖలీల్ ఖాజీ, ఆయన భార్య ఆరిఫా ఖాజీలు భారత్‌కు వచ్చారు. అప్పటి నుంచి శ్రీనగర్‌లోనే ఉంటు న్నారు. అయితే, 1989లోనే వాళ్లు దేశాన్ని విడిచి వెళ్లాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే, తాము భారత పౌరసత్వం పొందామని, తమ ఆస్తులు కూడా ఇక్కడే ఉన్నాయంటూ ఆ ఉత్తర్వులను ఖలీల్ సవాల్ చేశారు. ఈ క్రమంలో 1945లో తాను శ్రీనగర్‌లో జన్మించి, చిన్నతనంలో పాకిస్థాన్‌కు వెళ్లినట్లు ఆయన తప్పుడు పత్రాలు కూడా సృష్టించారు. ఖలీల్ వాదనలను కోర్టు తిరస్కరించింది. దీన్ని వాళ్లు హైకోర్టులో సవాల్ చేయగా.. తాజాగా విచారణ జరిగింది. దంపతులు భారత్‌లో ఉండేందుకు తప్పుడు పత్రాలు సృష్టించిన విషయాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం ప్రస్తావించింది. వారు దేశం వీడాలని ఆదేశించింది.

## భారత్‌ను చైనాకు దూరం చేయడమే మా ప్రాధాన్యం

### అమెరికా రాయబారి

**యూఎస్ :** భారత్-అమెరికాల మధ్య టారిఫ్ వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఇరుదేశాల మధ్య సంబంధాలపై భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను చైనాకు దూరం చేసి యూఎస్‌కు దగ్గర చేసుకోవడమే తమ ప్రాధాన్యమన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను యూఎస్ వైపునకు తీసుకురావడం అత్యంత ముఖ్యమైన విషయమని గోర్ పేర్కొన్నారు. ఈక్రమంలో దాన్ని చైనా నుంచి దూరం చేయాల్సి ఉందన్నారు. తమ ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్ఎన్‌జీ కోసం భారత్ ప్రధాన మార్కెట్ కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొనసాగుతున్న వాణిజ్య చర్చలు కూడా ఆ దిశగానే ఉన్నాయన్నారు. యూఎస్ మొత్తం జనాభా కంటే భారత్‌లో మధ్యతరగతి ప్రజలే ఎక్కువన్నారు. ఆ దేశ మార్కెట్ అమెరికాకు అపారమైన అవకాశాలను అందిస్తుందన్నారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న అడ్డంకులు త్వరలోనే తొలగిపోతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం, అక్కడి ప్రజలతో యూఎస్ సంబంధాలు దశాబ్దాల నాటివన్నారు. చైనీయులతో కంటే తమతోనే వారికి గొప్ప స్నేహం ఉందన్నారు. భారత వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, ఇతర ప్రతినిధులను ట్రంప్ అమెరికాకు ఆహ్వానించారని గోర్ పేర్కొన్నారు. వారు, అమెరికా వాణిజ్య ప్రతినిధి రాయబారి జామిసన్ గ్రీర్‌తో సమావేశమవుతారని వెల్లడించారు. ఈసమావేశంలో ఆశించదగిన ఒప్పందం జరిగే అవకాశం ఉందన్నారు. అమెరికా ప్రజల ప్రయోజనాలు, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాలను తాము కుదుర్చుకుంటామన్నారు.



#### ఈ ఏడాది చివర్లో భారత్‌కు ట్రంప్..?

నవంబరులో భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశం ఉందని సెర్గీ గోర్ తెలిపారు. ఈ సదస్సు కోసం ఆయన ఎదురుచూస్తున్నా రన్నారు. ఈ పర్యటనకు సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు.

#### భారత్‌పై సుంకాలకు.. జీ7 దేశాలపై ఒత్తిడి..!

ఇదిలాఉండగా.. ఉక్రెయిన్‌లో యుద్ధం ముగింపునకు రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని అమెరికా చూస్తోంది. అందులో భాగంగా ఆయా దేశాలపై 50-100 శాతం సుంకాలు విధించాలని జీ7 దేశాలపై ట్రంప్ సర్కారు ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. జీ7 దేశాల ఆర్థిక మంత్రులు శుక్రవారం (అమెరికా కాలమానం ప్రకారం) వీడియో కాల్‌లో మాట్లాడుకున్నారు. ఇందులో సుంకాల విధింపుపై చర్చించుకున్నట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది.

## కర్ణాటకలో మళ్లీ కొత్తగా కులగణన

### సీఎం ప్రకటన



**కర్ణాటక :** రాష్ట్రంలో మళ్లీ కొత్తగా కులగణన చేపట్టనున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. గతంలో ఇచ్చిన నివేదికను అంగీకరించబోమని.. సెప్టెంబరు 22 నుంచి అక్టోబర్ 7 మధ్య మళ్లీ కులగణన చేపడతామని వెల్ల డించారు. గతంలో చేపట్టిన కులగణన సమాచారం దాదాపు పదేళ్ల కిందటిది గనక ప్రస్తుతం సమాజంలోని వాస్తవాలను తెలుసుకోవడానికి కొత్తగా సర్వే అవసరమని ఆయన అన్నారు. "సమాజంలో అనేక కులమతాలతో పాటు సామాజిక అసమా నతలు కూడా ఉన్నాయి. దేశంలోని ప్రజలంతా సమానమే నని.. ప్రజలందరికీ సమాన సామాజిక న్యాయం జరగాలని రాజ్యాంగం చెబుతోంది. దాని ప్రకారమే.. ప్రజల మధ్య అసమానతలను తొలగించి ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు సృష్టించే దిశగా ముందడుగు వేయడానికి మేము నిర్వహించే నూతన సర్వే ఉపయోగపడుతుంది" అని సిద్ధరామయ్య తెలిపారు. 2015లో కర్ణాటక వెనకబడినవర్గాల కమిషన్ జస్టిస్ కాంతరాజ నేతృత్వంలో కులగణన చేపట్టగా, ఈ డేటా ఆధారంగా కె.జయప్రకాశ్ హెగ్డే నేతృత్వంలో పూర్తిస్థాయి నివేదిక తయారుచేసి గతేడాది సర్కారుకు సమర్పించిన విషయం తెలిసిందే. కులగణన, ఆర్థిక, సామాజిక సమీక్షపై రూపొందించిన ఈ నివేదికను కర్ణాటక సర్కారు గతంలోనే ఆమోదించింది. నిపుణులు రూపొందించిన ఈ నివేదికపై భిన్నాభిప్రాయాలు, పలు వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవడంతో రాష్ట్రంలో మరోసారి కులగణన చేపట్టనున్నట్లు ప్రకటన వెలువడింది. రాష్ట్రంలో మళ్లీ కులగణన చేపట్టాలని కాంగ్రెస్ అధిష్ఠానం సైతం ఇటీవల కర్ణాటక ప్రభుత్వానికి సూచించింది.

## స్థానిక వ్యాపారుల దుకాణాలను ప్రజలు ప్రోత్సహించాలి



### మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్ :** వ్యాపారంగంలో కార్పొరేట్ శక్తుల ప్రవేశంతో చిన్న వ్యాపారాలు దెబ్బతింటున్నాయని, స్థానికంగా చిన్నచిన్న దుకాణాలు పెట్టుకున్న వాళ్ళు ఆర్థికంగా నష్టపోతున్నారని కాబట్టి ప్రజలు చిన్న దుకాణాలను ఆదరించి వారి వద్దనే వస్తువులు కొనుగోలు చేయాలని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.సూర్యాపేట జ్యువెలరీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షణీయమని ఆయన అన్నారు. శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ గార్డెన్స్ లో జరిగిన జ్యువెలరీ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్ మరియు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్తక వ్యాపార సంఘాలు ఉద్యోగ సంఘాలలో ఏకగ్రీవం కావాలని వీటిలో రాజకీయ జోక్యం ఉండకూడదని అన్నారు.తాను మంత్రిగా పనిచేసినప్పుడు కూడా ఏనాడు అసోసియేషన్ల ఎన్నికలలో జోక్యం చేసుకోలేదని ఆయన అన్నారు.ఈనాడు ప్రపంచీకరణ కార్పొరేట్ శక్తుల ప్రవేశం మూలంగా చిన్న వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆయన అన్నారు.పాల వ్యాపారం, కూరగాయల వ్యాపారం,హెయిర్ కటింగ్ సెలూన్లు వంటి వ్యాపారాలు,చిన్న చిన్న వ్యాపారాలలో కూడా నేడు పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు చొరబడుతున్నారని, ఇది పేదలు, మధ్య తరగతి వారు ఎక్కువగా వుండే భారత్ వంటి దేశాలకు ప్రమాదకరమని ఆయన అన్నారు. మనదేశంలో చిన్న వ్యాపారస్తులు మంచిగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు.కార్పొరేట్ శక్తుల మూలంగా కులవృత్తులు దెబ్బతింటున్నాయని ప్రపంచీకరణ ఆర్థిక విధానాల మూలంగా మొదట చేనేతరంగం దెబ్బతిన్నదని,తర్వాత వ్యవసాయ రంగ దెబ్బతిన్నదని,చిన్న చిన్న రైతులు నష్టపోతున్నారని ఆయన అన్నారు.కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా జరిగే నిరసనలకు తాను మద్దతిస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు.. సూర్యాపేట జ్యువెలరీ అసోసియేషన్ సభ్యుల ఐకమత్యంగా పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినియోగదారులకు నాణ్యతగల మెరుగైన సేవలు అందజేయాలని అన్నారు.నూతనంగా ఎన్నికైన జ్యుయలరీ అసోసియేషన్ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులను పలువురు ప్రముఖులు శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉండ్రుగొండ దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్,మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ,మాజి వైస్ చైర్మన్ పుట్ట కిషోర్,మాజి గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు,పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు,ఉప్పల ఆనంద్,అంతటి రాములు, గుణగంటి రాములు,పలువురు మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,జువెలరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మన్యం సింహాద్రి యాదవ్ కోశాధికారి బుర్లే మధుసూదన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## దారి కాచి రూ. 40 లక్షల దోపిడీ

- శంకర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంఘటన
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** దారి కాచి వెంబడించి రూ. 40 లక్షలు దొంగలించిన సంఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. శంకర్ పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం రోజు ఉదయం హైదరాబాద్ కు చెందిన రాకేష్ అగర్వాల్ తన వ్యాపార లావాదేవీలకు సంబంధించిన రూ. 40 లక్షలు వికారాబాద్ వెళ్లి తన యొక్క కస్టమర్ దగ్గర నుంచి తీసుకుని రావాల్సిందిగా రాకేష్ అగర్వాల్ వద్ద పని చేసే సాయి బాబా, మణి అనే ఇద్దరు వ్యక్తులను పంపించడం జరిగింది. మధ్యాహ్నం సుమారు 12:30... 1:00 సమయంలో వికారాబాద్ నుంచి 40 లక్షలు వారు డబ్బులను తీసుకొని కారులో నగరానికి తిరుగు ప్రయాణమయ్యారు. అయితే మధ్యాహ్నం సుమారు 1:30 గంటల ప్రాంతంలో శంకర్ పల్లి మండలం పరిధిలోని కొత్త పల్లి, హుస్సేన్పూర్ గ్రామ శివారు వారిని వెనకనుంచి అనుసరిస్తూ నలుగురు గుర్తు వ్యక్తులు షిఫ్ట్ డిజైర్ వాహనంలో వెంబడించి హుస్సేన్ పూర్ గ్రామ శివారులో నిర్మానుషమైన ప్రాంతంలో వాహనాన్ని అడ్డగించి, ముగ్గురు వ్యక్తులు ముఖాలకు మాస్క్ ధరించి, బాధితుల కారు వద్దకు వచ్చి, డ్రైవర్ కళ్ళలో కారం చల్లి, వెనుక సీటులో కూర్చున్న సాయిబాబా అనే వ్యక్తిని అద్దం పగలగొట్టి రాయితో దాడి చేసి.. అతనిని గాయపరిచి, డ్రైవర్ను కూడా గాయపరిచి, 40 లక్షల రూపాయలు గల బ్యాగును దొంగతనం చేసి తీసుకెళ్లారు. అయితే అలా పారిపోతున్న క్రమంలో నాలుగు కిలో మీటర్లు దాటిన తర్వాత కొత్తపల్లి గ్రామ పరిధిలో నేరస్తుల కారు అదుపుతప్పి పక్కనే ఉన్న కల్వర్టుకు ఢీ కొట్టి బోల్తా పడింది. వెంటనే నేరస్థులు కారులో నుంచి బయటకు వచ్చి కారును అక్కడే వదిలి డబ్బు తీసుకొని పారిపోయారు. కారు బోల్తా పడిన శబ్దం రావడంతో చుట్టుపక్కల ఇళ్లలో ఉన్న ప్రజలు సంఘటనా స్థలంలో గుమిగూడారు. దీనితో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకర్ పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తన సిబ్బందితో పాటు, నార్సింగి ఏసిపి రమణ గౌడ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. విచారణలో భాగంగా క్లూస్ టైమ్ ఫింగర్ ప్రింట్స్, డాగ్స్ స్క్వేర్ సహాయంతో సాక్షాదారాలు సేకరించారు. సిసిఎస్, ఎస్ఓటి బృందాల సహాయంతో నేరస్తులను పట్టుకునేందుకు పోలీసులు నాలుగు బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు. బోల్తా పడిన స్తాలాన్ని పరిశీలించగా దానిలో నేరస్తులకు సంబంధించిన కొన్ని వస్తువులను, కొంత నగదును గుర్తించడం జరిగింది. వాటిని సీజ్ చేసి తదుపరి విచారణకు ఉపయోగించడం జరుగుతుంది. అయితే పూర్తిగా సంఘటనను పరిశీలించిన పిదప నేరస్తులు బాధితులను వికారాబాద్ నుంచి పథకం ప్రకారం వెంబడించినట్లుగా అర్థమవుతుంది. త్వరలో నేరస్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తామని శంకర్ పల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



## మతోన్మాద, కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించిన ఎర్ర సూర్యుడు సీతారామ్ ఏచూరి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి...

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్ :** దేశంలో మతోన్మాద కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించిన ఎర్ర సూర్యుడు కామ్రేడ్ సీతారామ్ ఏచూరి అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి అన్నారు. సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా సుందరయ్య నగర్,అంబేద్కర్ నగర్ లలో వారి చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాతంత్ర,లౌకిక శక్తుల ఐక్యత,రాజ్యాంగ పరిరక్షణ కోసం సీతారాం ఏచూరి చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు.దేశ పార్లమెంటును ప్రజా సమస్యల చర్చా వేదికగా మార్చాడన్నారు.విద్యార్థి దశ నుండే పోరాటాలు నిర్వహించి,ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. కుల వివక్ష,అంటరానితనానికి వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం కృషిచేసి లాల్ నీల్ ఐక్యతను దేశానికి చాటి చెప్పారని అన్నారు.జీవితంలో ఉన్నత స్థానాలలో స్థిరపడే అవకాశాలున్న వాటన్నిటిని వదులుకోని ఎర్రజెండా చేతబట్టి పేద ప్రజల కోసం జీవితాంతం పోరాటం చేసిన మహనీయుడు సీతారాం ఏచూరి అని కొనియాడారు.కేంద్రంలో మతోన్మాద, పెట్టుబడిదారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటు కోసం తీవ్ర ప్రయత్నం చేశాడని అన్నారు.సీతారాం ఏచూరి స్ఫూర్తితో దేశంలో కార్మిక,కర్షక వర్గ ప్రజా పోరాటాలు నిర్వహించి శ్రామిక రాజ్యాన్ని స్థాపించడం కోసం కృషి చేయాలన్నారు. దేశంలో పెరిగిపోతున్న మత విద్వేష,విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా సమస్యల ప్రాతిపాదికన ప్రజలను సంఘటిత పరిచి ఉధృత పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శి పెండిగ నాగమణి టూటౌన్ కమిటీ సభ్యులు బతుల వెంకన్న,ముకర్ల వెంకన్న,ఉయ్యాల నగేష్,కంచగట్ల శ్రీనివాస్, కామ్రేడ్ శ్రీనివాస్,సభ్యులు అమృత, సైదమ్మ, రాములమ్మ, ఎంకన్న, వాలి,లింగమ్మ,కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిదో రోజూ లాభపడిన నిఫ్టీ



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారాంతాన్ని లాభాలతో ముగించాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు, భారత్– అమెరికా మధ్య వాణిజ్య చర్చలు మదుపర్ల సెంటిమెంట్‌ను బలోపేతం చేశాయి. ఈ కారణంగా నిఫ్టీ వరుసగా ఎనిమిదో రోజూ లాభపడగా.. సెన్సెక్స్ గడిచిన ఐదు సెషన్లలోనూ లాభాలు నమోదు చేసింది. ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో మదుపర్ల సంపద ఒక్కరోజులోనే దాదాపు రూ.2 లక్షల కోట్లు పెరిగి రూ.రూ.459 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 81,758.95 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,548.73) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే జోష్‌లో కదలాడింది. ఇంట్రాడేలో 81,992.85 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 355.97 పాయింట్ల లాభంతో 81,904.70 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 108.50 పాయింట్ల లాభపడి 25,114 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ స్వల్పంగా కోలుకుని 88.26గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ సుజుకీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎటెర్నల్, హిందుస్థాన్ యూనిలీవర్, ట్రెంట్, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.76 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3649 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.






## జీ-మెయిల్‌లో కొత్త ఫీచర్..

### ఆర్డర్లను ట్రాక్ చేయడం ఇక సులభం

ఆన్‌లైన్ కొనుగోళ్లకు సంబంధించి ఇన్‌వాయిస్, బిల్లు లేదా ఆర్డర్ ట్రాకింగ్ వంటి మెయిల్స్ కోసం మామూలుగా సెర్చ్ చేయాల్సి ఉంటుంది. అన్ని మెయిల్స్‌తో కలిసిపోయి ఉండటంతో ఆయా తరహా మెయిళ్లను కనిపెట్టడం కాస్త కష్టమే. ఈ ఇబ్బందికి చెక్ పెడుతూ గూగుల్ కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. ఆన్‌లైన్ కొనుగోళ్లకు సంబంధించిన అన్ని మెయిల్స్‌ను ఒకేచోట చూపించే విధంగా కొత్త ట్యాబ్‌ను ప్రవేశపెట్టింది. రానున్న ఫెస్టివల్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని వినియోగదారులకు ఉపయోగపడే విధంగా గూగుల్ ఈ ఫీచర్‌ను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. కొనుగోళ్లు అనే కొత్త ట్యాబ్‌తో ఆర్డర్ కన్ఫర్మేషన్‌లు, షిప్పింగ్ అప్‌డేట్స్ వంటి అన్ని మెయిల్‌లు ఒకేచోట అందుబాటులో ఉండేలా ఈ ట్యాబ్‌ను ప్రవేశపెట్టింది. ఇప్పటికే ఉన్న ప్యాకేజ్–ట్రాకింగ్ ఫీచర్ ఆధారంగా ఇది మరింత అప్‌గ్రేడ్‌గా వస్తోంది. ఈ ఫీచర్‌తో 24 గంటల్లో డెలివరీ అయ్యే ఆర్డర్లను హైలైట్ చేస్తూ, సంబంధిత మెయిల్ పైభాగంలో ఆర్డర్ కార్డులను చూపించే సౌకర్యం కల్పిస్తోంది. ఈ ట్యాబ్‌లో 'Arriving Soon' కార్డులు కూడా కనిపిస్తాయి. వీటితో త్వరలో రానున్న డెలివరీలను సులభంగా చూడొచ్చు. అదే విధంగా ప్రమోషన్స్ ట్యాబ్‌లో 'most relevant' అనే కొత్త ఫిల్టర్‌ను జోడించారు. ఎక్కువగా ఇంటరాక్ట్ అయ్యే బ్రాండ్ల నుంచి వచ్చే ఆఫర్లు, అప్‌డేట్స్ ముందుగా కనిపించేలా ఇది పనిచేస్తుంది. ఈ ఫిల్టర్ వద్దనుకుంటే యూజర్లు ఎప్పుడైనా 'Most Recent' ఆప్షన్‌ను ఎంచుకునే అవకాశం కూడా ఉంది. అదనంగా జీ–మెయిల్ nudges ద్వారా రాబోయే ఆఫర్లు, డీల్స్‌ను హైలైట్ చేస్తూ యూజర్లకు అలర్ట్ ఇస్తుంది. ఈ కొత్త ఫీచర్లు ప్రపంచవ్యాప్తంగా ఆండ్రాయిడ్, ఐఓఎస్, వెబ్‌లో దశలవారీగా అందుబాటులోకి రానున్నాయి.






## బీసీసీఐ అధ్యక్ష ఎన్నికలపై ఐపీఎల్ ఛైర్మన్ ఏమన్నారో తెలుసా..

బీసీసీఐ కొత్త అధ్యక్షుణ్ని ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశముందని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ అభిప్రాయపడ్డారు. నిజానికి షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 28న బోర్డు ఎన్నికలు జరగాల్సి ఉంది. కానీ, ప్రస్తుతానికి ఆ పరిస్థితి కనిపించడం లేదన్నారు. నియమ నిబంధనల ప్రకారం ఎన్నికలు జరగాల్సి ఉన్నప్పటికీ, అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశముందని తెలిపారు. 'నామినేషన్లు ప్రారంభమైన తర్వాత ఎవరు అధ్యక్ష పదవిని చేపట్టబోతున్నారో తెలుస్తుంది. కానీ, ఎన్నికలు జరుగుతాయని మాత్రం నేను అనుకోవడం లేదు. ఏకగ్రీవంగానే అధ్యక్షుడి ఎంపిక జరుగుతుంది' అని అరుణ్ ధుమాల్ ఓ ఇంటర్వ్యూలో అన్నారు. 'బీసీసీఐ.. సభ్యులందర్నీ కూర్చుని నిర్ణయం తీసుకోనివ్వండి. ప్రస్తుతానికి, అందరూ తమ ప్రాతినిధ్యం ఇవ్వాలి. ఆ జాబితా వెలువడిన తర్వాత, ఎవరు ఏ పదవిలో ఉంటారో మేము చెప్పగలుగుతాం' అని ఆయన పేర్కొన్నారు. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందిన తర్వాత డ్రీమ్ 11 టీమ్‌ఇండియా స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకొంది. నూతన స్పాన్సర్‌ను బీసీసీఐ వెతుక్కోవాల్సిన పనిలో ఉంది. ఈ విషయమై కూడా.. అరుణ్ ధుమాల్ మాట్లాడారు. 'ఏం జరగాలో (డ్రీమ్ 11 నిష్క్రమణ గురించి) అది జరిగిపోయింది. దానిపై మాట్లాడటానికి నాకిష్టం లేదు. కొత్త స్పాన్సర్ ఎంపికకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. మరో రెండు మూడు వారాల్లో నూతన స్పాన్సర్ ఎవరో తేలిపోతుంది' అని అరుణ్ ధుమాల్ వెల్లడించారు. బీసీసీఐ అధ్యక్షుడిగా రోజర్ బిన్నీ తప్పుకొన్న తర్వాత ప్రస్తుతానికి ఆ బాధ్యతలను వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా నిర్వహిస్తున్నారు. ఆయన 2020 నుంచి బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. బీసీసీఐ అధ్యక్ష పదవికి ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం సెప్టెంబర్ 28న ఎన్నికలు జరగనున్నాయి. కానీ అదే రోజున ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా టైటిల్ పోరులోకి ప్రవేశిస్తే, దుబాయ్‌లో బీసీసీఐ నుంచి ప్రతినిధులు ఎవరూ ఉండకపోవచ్చు.



## టీమ్‌ఇండియా ఆటగాళ్లకు బ్రాంకో టెస్టు

ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను పరీక్షించేందుకు యో యో టెస్టుతోపాటు బ్రాంకో టెస్టును కూడా అమలుచేసేందుకు బీసీసీఐ ప్రయత్నాలు చేస్తున్నట్లు అనిపిస్తోంది. మొన్నటివరకూ బ్రాంకో టెస్టును నిర్వహించేది లేదన్న వార్తలు వచ్చాయి. తాజాగా బీసీసీఐ షేర్ చేసిన వీడియోతో బ్రాంకో టెస్టు తప్పనిసరి చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నట్లు తెలుస్తోంది. ఇంతకీ ఆ వీడియోలో ఏముందంటే? బ్రాంకో టెస్టును భారత క్రికెట్‌లో అమలు చేయాలని భావించిన స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్ ఆడ్రియన్ రౌక్స్ ఎట్టకేలకు రంగంలోకి దిగాడు. ఆసియా కప్ కోసం దుబాయ్‌లో ఉన్న టీమ్‌ఇండియా ఆటగాళ్లకు బ్రాంకో టెస్టు ఎలా నిర్వహిస్తారో డెమో ఇచ్చాడు. "ఇవాళ మనం చేసిన రన్ బ్రాంకో రన్. ఇదేమీ కొత్తది కాదు. కొత్త ప్రమాణం కూడా కాదు. విభిన్న క్రీడల్లో గత కొన్నేళ్లుగా బ్రాంకో టెస్టు ఉంది. మనం ఇప్పుడు ఇక్కడ రెండువిధాలుగా ఉపయోగించుకుంటాం. ఒకటి ట్రైనింగ్ మెకానిజం కోసం కాగా.. రెండోది ఫిట్‌నెస్ ప్రమాణాలను తెలుసుకొనేందుకు. ఈ టెస్టును ఎక్కడైనా చేయొచ్చు. విదేశాలకు వెళ్లినప్పుడూ ఇబ్బంది రాదు. వారి ఫిట్‌నెస్‌ను అంచనా వేసేందుకు ఈ విధానం ప్లేయర్లకు బాగుంటుంది. గత కొన్నేళ్లుగా క్రికెట్‌లో ఎన్నో మార్పులు వచ్చాయి. అద్భుతమైన నైపుణ్యాలు కలిగిన ప్లేయర్లు ఉన్నారు. అయితే, వారి కెరీర్‌ను మరింతకాలం కొనసాగేలా చేయడంలో సహకరిస్తాం. గాయాలను తగ్గించేందుకు చేయాల్సిందంతా చేస్తాం. మరిన్ని సీజన్లు ఆడేలా చూడాలి. భారత ఆటగాళ్లకు ఉన్న పని నిబద్ధత నన్నెంతో ఆకట్టుకుంది. ఐపీఎల్ సమయంలో చాలామంది క్రికెటర్లతో పనిచేసిన అనుభవం ఉంది" అని ఆడ్రియన్ వెల్లడించాడు.

## సచిన్ వల్లే క్రికెట్‌లోకి వచ్చా..

### కోహ్లీ నిబద్ధతే నాపై చెరగని ముద్ర వేసింది : గిల్

ప్రపంచ క్రికెట్‌లో తనకు ఇద్దరే మార్గదర్శకులని.. వారిని చూస్తూ పెరిగానని భారత్ ఆటగాడు శుభమన్ గిల్ వెల్లడించాడు. టెస్టు టీమ్‌కు సారథిగా మారిన అతడు.. వన్డేలు, టీ20ల్లో వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ప్రస్తుతం ఆసియా కప్ కోసం దుబాయ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో తాను క్రికెటర్‌గా మారేందుకు కారణమైన దిగ్గజాల గురించి ఆసక్తికర విశేషాలు వెల్లడించాడు. తన తండ్రికి సచిన్ అంటే ఎంతో ఇష్టమని.. అందుకే తనను క్రికెటర్‌గా మార్చినట్లు గిల్ తెలిపాడు. కోహ్లీకి ఆటపై ఉన్న నిబద్ధతే తనకు స్ఫూర్తి అని వ్యాఖ్యానించాడు. "టాలెంట్, నైపుణ్యం ఉంటేనే సరిపోదు. ఆడాలనే తపన, అభిరుచి లేకపోతే సక్సెస్ కావడం చాలా కష్టం. ఈ విషయంలో విరాట్ కోహ్లీ నిబద్ధతే నాకు స్ఫూర్తి. ప్రశంసల గురించి చూస్తూ కూర్చోకుండా నా బాధ్యతలు నెరవేర్చేందుకు చూస్తా. క్రికెట్‌లో నాకు ఇద్దరు మార్గదర్శకులు. దిగ్గజ ఆటగాడు సచిన్ తెందూల్కర్ అంటే మా నాన్నకు చాలా



ఇష్టం. నేను క్రికెట్‌లోకి రావడానికి అతడే కారణం. సచిన్ 2013లో రిటైర్ అయితే.. నేను 2011–13 సమయంలోనే క్రికెట్ ఆడటం ఎలాగో అర్థం చేసుకున్నా. కేవలం నైపుణ్యమే కాకుండా.. మానసికంగా, వ్యూహాత్మకంగా గేమ్ గురించి ఆలోచించడం మొదలుపెట్టా. విరాట్ కోహ్లీతో కలిసి నేను ఆడే అవకాశం వచ్చింది. అప్పట్నుంచి చాలా దగ్గరగా విరాట్‌ను గమనించా. అతడి నిబద్ధత అద్భుతం" అని గిల్ వెల్లడించాడు.



## జీఎస్టీ సంస్కరణలతో నివాస గృహాలకు బూస్ట్ : క్రెడాయ్


వివిధ రకాల ఉత్పత్తులపై జీఎస్టీని తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచుతుందని క్రెడాయ్ అభిప్రాయపడింది. దీనివల్ల రాబోయే పండగ సీజన్‌లో నివాస గృహాలకు డిమాండ్ ఏర్పడుతుందని పేర్కొంది. సిమెంట్, ఇతర గృహనిర్మాణ సామగ్రిపై జీఎస్టీ తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం వల్ల నిర్మాణ వ్యయం కూడా తగ్గుతుందని తెలిపింది. ఈమేరకు సింగపూర్ వేదికగా జరిగిన క్రెడాయ్ వార్షిక సదస్సులో ఈ అభిప్రాయం వ్యక్తమైంది. ఈసందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడారు. జీఎస్టీ హేతుబద్ధీకరణపై ప్రజల్లో సహేతుక భావన ఏర్పడిందని క్రెడాయ్ ఛైర్మన్ బొమన్ ఇరానీ పేర్కొన్నారు. వినియోగదారుల్లో నెలకొన్న ఈ పాజిటివ్ సెంటిమెంట్ పండగ సీజన్‌కు శుభసూచకంగా అభివర్ణించారు. జీఎస్టీ తగ్గింపు, బడ్జెట్‌లో తీసుకున్న కొన్ని నిర్ణయాలు, ఆర్‌బీఐ వడ్డీ రేట్ల తగ్గింపు వంటి వివిధ నిర్ణయాలు నివాస గృహాలకు డిమాండ్ పెంచుతాయని క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్ పటేల్ అన్నారు. 2025 తొలి ఆరు నెలల్లో విలువపరంగా ఇళ్ల అమ్మకాల్లో వృద్ధి నమోదైనప్పటికీ.. యూనిట్ల పరంగా ఆ సంఖ్య తగ్గిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాల వల్ల రాబోయే నెలల్లో ఈ పరిస్థితిలో మార్పు వచ్చి హౌసింగ్‌కు డిమాండ్ పెరుగుతుందన్నారు.

### రూ.45 లక్షల లిమిట్ పెంచాలి

అందుబాటు ధరలో నివాస గృహాల నిర్వచనాన్ని మార్చాలన్న డిమాండ్ ఈ సమావేశం వేదికగా మరోసారి వ్యక్తమైంది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఈ మొత్తాన్ని పెంచాలని ప్రభుత్వాన్ని పటేల్ కోరారు. రూ.45 లక్షల్లోపు నివాస గృహాలకు జీఎస్టీ 1 శాతం వర్తిస్తోంది. ఆ పైబడిన ఇళ్లకు 5 శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. ఆ మేర ట్యాక్స్ తగ్గితే ఇళ్ల ధరలు తగ్గి మరింతమంది ఇంటి కొనుగోలుకు ముందుకొస్తారని చెప్పారు. రియల్ ఎస్టేట్ రంగంపై ఉన్న పన్నులు తగ్గించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

## రూట్ ఒక్క సెంచరీ చెయ్.. మా నాన్న నుంచి కాపాడు: హేడెన్ కుమార్తె విన్నపం

అత్యంత ప్రతిష్ఠాత్మక టెస్టు సిరీసుల్లో యాషెస్ ఒకటి. ఇంగ్లాండ్ – ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే ఐదు టెస్టుల యాషెస్‌పై సర్వత్రా ఆసక్తి ఉంటుంది. ఇక్కడ సెంచరీ చేసినా, ఐదు వికెట్ల ప్రదర్శన చేసినా చాలు వారి పేరు మారుమోగిపోతుంది. ఈ ఏడాది ఆస్ట్రేలియా వేదికగా యాషెస్ సిరీస్ జరగనుంది. ఈ క్రమంలో ఆసీస్ మాజీ ఆటగాడు మ్యాథ్యూ హేడెన్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. దీంతో ప్రత్యర్థి బ్యాటర్‌ను కూడా సెంచరీ చేయమనే పరిస్థితి హేడెన్ కుమార్తెకు వచ్చింది. అసలు మ్యాథ్యూ హేడెన్ ఏమన్నాడు? ఆయన కుమార్తె గ్రేస్ హేడెన్ విన్నపం ఏంటో చూద్దాం.. ప్రస్తుతం టెస్టుల్లో అత్యుత్తమ ఫామ్‌లో ఉన్న క్రికెటర్ జో రూట్. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన సచిన్ తెందూల్కర్ (15,921) రికార్డుకు చేరువగా ఉన్న ఆటగాడు కూడా అతడే. మరో



2,400 పరుగులు చేస్తే ఆ రికార్డు సొంతమవుతుంది. ఈ క్రమంలో రాబోయే టెస్టు సిరీస్ రూట్‌కు అత్యంత కీలకం. అయితే, ఆసీస్ మాజీ ఆటగాడు మ్యాథ్యూ హేడెన్ మాత్రం రూట్‌పై ఒత్తిడి పెంచేలా ఓ సవాల్ విసిరాడు. ఒకవేళ యాషెస్ సిరీస్ లో రూట్ ఒక్క సెంచరీ కూడా చేయకపోతే తాను మెల్‌బోర్న్ క్రికెట్ మైదానంలో 'నగ్నంగా నడుస్తా' అని సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టాడు. హేడెన్ కామెంట్లకు విపరీతమైన స్పందన వచ్చింది. అందులో హేడెన్ కుమార్తె, క్రీడా వ్యాఖ్యాత గ్రేస్ హేడెన్ కూడా ఉండటం గమనార్హం. ఈ సందర్భంగా రూట్‌కు ఓ విన్నపం చేసింది. "ప్లీజ్ రూట్.. ఒక్క సెంచరీ అయినా చెయ్" అని కామెంట్ సెక్షన్‌లో పోస్టు చేసింది. రూట్‌కు ఆసీస్ గడ్డపై ఒక్క టెస్టు శతకం కూడా లేకపోవడం గమనార్హం. దీంతో ఆసీస్ బౌలర్లు రూట్ విషయంలో ఏం చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. నవంబర్ 21 నుంచి పెర్త్ వేదికగా తొలి టెస్టు మొదలుకానుంది. మెల్‌బోర్న్‌లో నాలుగో టెస్టు మ్యాచ్ జరగనుంది.



## బస్సు ఆపరేటర్ల కోసం ప్రత్యేక టోల్ పథకం

**ఢిల్లీ:** జాతీయ రహదారుల (ఎన్‌హెచ్‌ల)ను వినియోగించుకునే ప్రభుత్వ, ప్రైవేటు బస్సు ఆపరేటర్లకు ప్రయోజనాలు కల్పించే టోల్ విధానాన్ని ఆవిష్కరించడంపై రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ పని చేస్తోందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గురువారం వెల్లడించారు. ప్రభుత్వం ఇప్పటికే వాణిజ్యేతర వాహనాల కోసం ఫాస్టాగ్ వార్షిక పాస్‌లను తీసుకొచ్చింది. రూ.3,000తో వీటిని కొనుగోలు చేయొచ్చు. ఆగస్టు 15 నుంచే ఇది అమల్లోకి వచ్చింది. ఈ పాస్ యాక్టివేట్ చేశాక.. ఏడాది పాటు లేదా 200 ట్రిప్పులు.. వీటిలో ఏది ముందైతే అప్పటి వరకు ఇది పని చేస్తుంది. అంటే జాతీయ రహదారులపై ఒక టోల్‌గేటుకు రూ.15 మాత్రమే అవుతుంది. ఈ పాస్ కార్లు, జీపులు, వ్యాన్ల వంటి వాణిజ్యేతర వాహనాల కోసం రూపొందించారు.

**కాలుష్యాన్ని తగ్గించేందుకు:** వాహన కాలుష్యాన్ని తగ్గించేందుకు.. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని 10 జాతీయ రహదారులను ప్రభుత్వం గుర్తించి, హైడ్రోజన్‌తో నడిచే ట్రక్కులకు అనుమతి ఇచ్చినట్లు గడ్కరీ తెలిపారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, రిలయన్స్ పెట్రోలియం హైడ్రోజన్ ఫిల్లింగ్ స్టేషన్లను ఈ రోడ్ల వెంబడి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. టాటా మోటార్స్, అశోక్ లేలాండ్, వోల్వో వంటి కంపెనీలు ఇప్పటికే హైడ్రోజన్ ట్రక్కుల తయారీలో నిమగ్నమై ఉన్నాయన్నారు. ప్రభుత్వం గుర్తించిన హైవేల్లో గ్రేటర్ నొయిడా–ఆగ్రా, భువనేశ్వర్–పూరీ–కోణార్క్, అహ్మదాబాద్–వడోదర–సూరత్, సాహిబాబాద్–ఫరీదాబాద్–ఢిల్లీ, జెంషెడ్‌పూర్–కళింగనగర్, తిరువనంతపురం–కోచి, జామ్‌నగర్– అహ్మదాబాద్ తదితర మార్గాలున్నాయి. జాతీయ రహదారుల వెంట మార్గమధ్యలో ప్రైవేటు భూమిలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) పలు సౌకర్యాలను కూడా కల్పిస్తోందని మంత్రి తెలిపారు.

## గడువులోగా రిటర్నులు దాఖలు చేయకపోతే?


ప్రస్తుతం అమల్లో ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం.. 2024–25కి గాను మదింపు సంవత్సరం (2025–26)లో రిటర్నులు దాఖలు చేయాలి. ఎప్పుడూ గడువు తేదీ జులై 31 వరకే ఉండేది. ఆదాయపు పన్ను రిటర్నులు (ఐటీఆర్) పత్రాల్లో పలు మార్పుల నేపథ్యంలో ఈ గడువు తేదీని సెప్టెంబరు 15 వరకూ ప్రభుత్వం పొడిగించింది. ఐటీఆర్‌ను సమర్పించడంలో ఆలస్యమైతే, ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 234ఎఫ్ కింద ఆలస్యపు రుసుమును విధిస్తారు. ఈ ఫీజు ఆదాయం స్థాయిని బట్టి మారుతుంది.

- రూ.5 లక్షల లోపు ఆదాయం ఉంటే.. రూ.1,000.
- రూ.5లక్షలకు మించి ఆదాయం ఉన్నవారు రూ.5,000.
- ఒకవేళ మీ ఆదాయం పన్ను పరిధిలో లేకపోతే రుసుము ఉండదు.

గడువు తేదీలోగా రిటర్నులు దాఖలు చేయకపోతే, సెక్షన్ 234ఏ కింద వడ్డీ పడుతుంది. ఇది చెల్లించని పన్ను మొత్తంపై నెలకు 1 శాతం చొప్పున ఉంటుంది.

### ఆలస్యంగానూ..

- గడువు తేదీలోగా రిటర్నులు దాఖలు చేయలేని పరిస్థితుల్లో కొన్ని ప్రత్యామ్నాయాలూ ఉన్నాయి. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139(4) ప్రకారం ఆలస్యంగా రిటర్నులను మదింపు సంవత్సరం ముగిసే వరకూ (మార్చి 31) దాఖలు చేయొచ్చు. ఉదాహరణకు 2024–25 ఆర్థిక సంవత్సరానికి మార్చి 31, 2026 వరకూ ఆలస్య రిటర్నులను కొన్ని పరిమితులకు లోబడి సమర్పించవచ్చు.




- మూలధన నష్టాలను తదుపరి సంవత్సరాలకు సర్దుబాటు చేయడం సాధ్యం కాదు.
- పాత పన్ను విధానంలో కాకుండా, తప్పనిసరిగా కొత్త పన్ను విధానంలోనే రిటర్నులు దాఖలు చేయాలి. కాబట్టి, మినహాయింపులు పొందడానికి అవకాశం ఉండదు.
- ఐటీఆర్ దాఖలు చేయకపోతే ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసులు వచ్చే అవకాశం ఉంటుంది.
- కొన్నిసార్లు మీ క్రెడిట్ స్కోరుపైనా ప్రభావం పడొచ్చు. దీనివల్ల కొత్త రుణాలు, క్రెడిట్ కార్డులు తీసుకునేందుకు ఇబ్బందులు రావొచ్చు.
- రిఫండు రావాల్సి ఉంటే, ఆలస్యం అవుతుంది.

### ఏం చేయాలి?

సెప్టెంబరు 15 వరకూ గడువు ఉంది. కాబట్టి, సాధ్యమైనంత వేగంగా రిటర్నులు దాఖలు చేయండి. గడువు దాటినా ఆలస్యపు రుసుము చెల్లించి రిటర్నులు దాఖలు చేయడం మంచిది. ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయడం చట్టపరమైన బాధ్యత. దీన్ని సకాలంలో నెరవేర్చడం మంచిది. గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఐటీఆర్ గడువు గురించి పెద్ద ఎత్తున ఆరా తీస్తున్నారు. దీంతో ఈ అంశం గూగుల్ ట్రెండింగ్‌లో ఉంది.

www.rajamudranews.com
రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక

# రాజాసాబ్ షూటింగ్ పార్ట్ పూర్తి

## నటి మాళవికా మోహనన్ వెల్లడి



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. వరుసగా భారీ సినిమాలతో బిజీగా మారిపోయిన ఆయన, ఇప్పుడు ఓ వినూత్న కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. మారుతీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న రాజా సాబ్ సినిమా సంక్రాంతికి థియేటర్లలో సందడి చేయడానికి రెడీ అవుతోంది. ఇప్పటి వరకు యాక్షన్, రొమాన్స్, ఫాంటసీ సినిమాల్లో అలరించిన ప్రభాస్, తన కెరీర్‌లో మొదటి సారి హారర్ అండ్ కామెడీ నేపథ్యంలో రూపొందిన సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభాస్‌తో కలిసి పనిచేయడం తనకు ప్రత్యేక అనుభవంగా మారిందని ఆమె తాజాగా వెల్లడించింది. ప్రభాస్ చాలా శాంతంగా ఉంటారు. ఆయన వయసు నాకంటే ఎక్కువే అయినా, ఆయనను చూస్తే అలానే అనిపించదు. సహజంగా ఉంటారు. 'రాజా సాబ్'లో మా జంట చాలా బాగా వర్కౌట్ అయిందని ఆమె అన్నారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.అయితే పనిలో పనిగా మూవీకి సంబంధించిన అప్‌డేట్ కూడా వచ్చింది. సినిమా కూడా పూర్తయ్యింది. కొన్ని పాటలను చిత్రీకరించాల్సి ఉందని పేర్కొంది ఈ బ్యూటీ. ప్రస్తుతం మాళవిక చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రభాస్ సరసన మాళవికతో పాటు నిధి అగర్వాల్ మరియు రిద్ధీ కుమార్ కూడా కథానాయికలుగా నటిస్తున్నారు. ముగ్గురు హీరోయిన్లతో వస్తున్న ఈ ఫామిలీ ఎంట్టంల్గ÷నర్‌లో ప్రతి పాత్రకూ ప్రత్యేకత ఉందని యూనిట్ చెబుతోంది. ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 23 ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా రాజా సాబ్ నుంచి ఫస్ట్ సాంగ్ రాబోతున్నట్లు బలమైన సమాచారం. అయితే ఈ విషయంపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## దిశా పటానీ ఇంటి ముందు కాల్పులు

బరేలీలోని (ఉత్తరప్రదేశ్) నటి దిశా పటానీ ఇంటి ముందు కాల్పులు చోటుచేసుకున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కాలేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఓ వర్గం మనోభావాలు దెబ్బతీసేలా దిశా సోదరి ఖుష్బూ పటానీ వ్యాఖ్యలు చేశారన్న కారణంగా ఈ దాడి జరిగినట్టు తెలుస్తోంది. మాజీ ఆర్మీ అధికారిణి అయిన ఖుష్బూ ప్రస్తుతం ఫిట్‌నెస్ ట్రైనర్‌గా పనిచేస్తున్నారు.



## సోషల్ మీడియాకు దూరంగా అనుష్క

చాలా రోజుల విరామం తర్వాత ఇటీవల ఘాటితో పలకరించారు అనుష్క. కొన్నేళ్లుగా మీడియాకు దూరంగా ఉంటోన్న ఆమె తాజాగా సోషల్ మీడియాకు కూడా దూరంగా ఉండనున్నట్లు ప్రకటించారు. సోషల్ మీడియాకు కొంతకాలం బ్రేక్ ఇస్తున్నట్లు తెలుపుతూ పోస్ట్ పెట్టారు. తానే స్వయంగా లెటర్ రాసి దాన్ని పోస్ట్ చేశారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనుకుంటున్నా. ఎప్పుడూ స్క్రోలింగ్ చేసే లైఫ్‌కు దూరంగా.. నిజమైన ప్రపంచానికి దగ్గరగా ఉండాలని నిర్ణయించుకున్నా. త్వరలోనే మరిన్ని మంచి కథలతో మరింత ప్రేమతో మీ ముందుకువస్తాను అని తాను రాసిన లెటర్‌ను పోస్ట్ చేశారు. ఈ లెటర్ వైరల్ కావడంతో అనుష్క (ఆషరీశ) ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారా అని అభిమానులు చర్చించు కుంటున్నారు. ఇటీవల వచ్చిన ఘాటి ప్రచారంలోనూ స్వీటి పరోక్షంగా పాల్గొన్నారు. రానా, అల్లు అర్జున్‌లతో ఫోన్‌లో మాట్లాడి సినిమా విశేషాలతో పాటు కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాను కొన్ని రోజులుగా ఎక్కడికీ వెళ్లడం లేదని చెప్పారు. ఇంట్లో జరిగే పెళ్లిళ్లకు కూడా హాజరుకావడం లేదన్నారు. త్వరలోనే అందరి ముందుకువస్తానని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తానని అభిమానులకు హామీ ఇచ్చారు. ఇక క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రలో యాక్షన్ క్రైమ్ డ్రామాగా ఘాటి రూపొందింది. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఆ చిత్రం మిశ్రమ ఫలితాన్ని అందుకుంది



## నిర్మాతలకు తడిసి మోపెడు అవుతున్న వ్యానిటీ ఖర్చు

బాలీవుడ్ డైరెక్టర్ సంజయ్ గుప్తా ఆసక్తికర కామెంట్స్ ఈ ఆధునిక కాలంలో సినిమా నిర్మించడం మాత్రం నిర్మాతలకు ఖర్చుతో కూడుకున్న పని. నిర్మాణ వ్యవం భారీగా పెరిగింది. మారుతున్న టెక్నాలజీకి, ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా సినిమాలు తెరకెక్కించే నిర్మాతలకు నటీనటులు, ఇతర విషయాల్లో మాత్రం మెయింటైనెన్స్ పెరుగుతూనే ఉంటుంది. నటీనటుల కోసం సాధారణంగా వ్యానిటీ వ్యాన్ల ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. అయితే వ్యానిటీ వ్యాన్ల విషయంలో ప్రత్యేకించి కొందరు స్టార్లు డిమాండ్ చేసే తీరు నిర్మాతలకు తలనొప్పిగా మారుతుందన్నాడు బాలీవుడ్ డైరెక్టర్ సంజయ్ గుప్తా. ఓ పోడ్‌కాస్ట్‌లో సంజయ్ గుప్తా చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో వైరల్ అవుతున్నాయి. కొందరు స్టార్ యాక్టర్లు సెట్స్‌లోకి ఆరు వ్యానిటీ వ్యాన్లలో వస్తారు. వ్యానిటీ వ్యాన్ల గురించి చెబుతూ.. ఓ స్టార్ అయితే తన వ్యక్తిగత అవసరాల కోసం మొదటి వ్యాన్‌ను వినియోగిస్తారు (అందులో దిగంబరంగా కూర్చుంటాడు). మరో వ్యాన్ మేకప్, హెయిర్ స్టైయిల్ కోసం వాడుతుంటారు. మూడో వ్యాన్‌ను మీటింగ్స్ కోసం.. నాలుగో వ్యాన్‌ను జిమ్ కోసం పెట్టుకుంటారు. ఇక కొందరు స్టార్లు చెఫ్‌లు పెట్టుకుంటారు. అన్ని వ్యాన్ల కోసం పనిచేసే సిబ్బందికి షెల్టర్‌గా ఆరో వ్యానిటీ వ్యాన్‌ను పెట్టుకుంటారన్నాడు సంజయ్ గుప్తా. ఇక ఓ స్టార్ కపుల్ అయితే ఏకంగా సెట్స్‌కు 11 వ్యానిటీ వ్యాన్లలో వస్తారు. వాళ్లిద్దరూ ఇంట్లో కలిసి భోజనం చేయరు. వాళ్లిద్దరూ భార్యభర్తలు అయినప్పటికీ వారికి విడివిడిగా కిచెన్ వ్యాన్స్ ఉండటం ఆశ్చర్యమేస్తుందన్నాడు సంజయ్ గుప్తా. ఇక ప్రొఫెషనలిజం మెయింటైన్ చేయడంలో అమితాబ్ బచ్చన్‌పై ప్రశంసలు కురిపించాడు సంజయ్ గుప్తా. యాక్టర్లు ఆరు వ్యానిటీ వ్యాన్లను డిమాండ్ చేయడంపై రాకేశ్ రోషన్, ఫరా ఖాన్ గతంలో ఫిర్యాదులు కూడా చేశారని గుర్తు చేశాడు. స్టార్ స్టేటస్‌లో మునిగిపోయే కొందరి నటీనటుల తీరు నిర్మాతలను ఎంతలా ఇబ్బందులకు గురి చేస్తుందో తెలిపేలా సంజయ్ గుప్తా చేసిన కామెంట్స్ ఇపుడు నెట్టింట రౌండప్ చేస్తున్నాయి..

## విజువల్ ఎఫెక్ట్స్ పెద్ద అసెట్

### కొత్తదనంతో వచ్చిన మిరాయ్

**హనుమాన్‌తో భారీ విజయాన్ని అందుకున్న తేజ సజ్జా మిరాయ్‌తో సూపర్ యోధాగా యాక్షన్ హంగామా చూపించేందుకు సిద్ధమయ్యాడు. ఈగల్ తర్వాత కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన చిత్రమిది. మంచు మనోజ్ ప్రతినాయకుడిగా నటించడం టీజర్, ట్రైలర్లు అద్భుతమైన విజువల్స్‌తో ఆకట్టుకోవడం.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి.**



సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని పశ్చాత్తాప్పడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు. కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్నుపడుతుంది. అతను తనకున్న తంత్ర శక్తులతో ప్రపంచంలోని వివిధ ప్రదేశాల్లో ఉన్న ఎనిమిది మహిమాన్విత గ్రంథాల్ని.. దానికి రక్షణగా ఉన్న యోధుల్ని తుద ముట్టించి హస్తగతం చేసుకుంటాడు. అయితే అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. కానీ, అమరత్వానికి సంబంధించిన ఆ గ్రంథాన్ని సొంతం చేసుకోవడం అంత తేలిక కాదు. ఎందుకంటే దానికి రక్షణగా ఉండేది అంబిక. మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురు కానున్న ముప్పును ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక.. అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పుడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన వేద తన బాధ్యతను.. తల్లి ఆశయాన్ని ఎలా తెలుసుకుంటాడు మహావీర్ లామా నుంచి ప్రపంచానికి ఎదురు కానున్న ముప్పును తప్పించేందుకు అతనేం చేశాడు ఇందుకు అతనికి రాముడు సృష్టించిన మిరాయ్ అస్త్రం ఎందుకు అవసరమైంది చివరికి యుద్ధంలో ఎవరు గెలిచారు అన్న అంశాలే కథగా చిత్రం తెరకెక్కింది. తొమ్మిది మహిమాన్విత గ్రంథాల సాయంతో అమరత్వాన్ని పొంది, తాను కోరుకున్నట్లుగా సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాలనుకునే ఓ దుష్టశక్తికి.. ఆ వినాశాన్ని అడ్డుకునేందుకు దైవ సంకల్పంతో పుట్టిన ఓ సామాన్య మానవుడికి మధ్య జరిగిన సంగ్రామమే క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం. కథను త్రేతాయుగంలోని శ్రీరాముడి నేపథ్యంతో ముడిపెట్టిన తీరు.. ఆయన కోదండాన్ని మిరాయ్ అస్త్రంలా సినిమాలో వినియోగించుకున్న విధానం.. ఈ మొత్తాన్ని తల్లి సెంటిమెంట్‌తో ముడివేసిన తీరు.. ఇలా అన్నీ ఇటు పిల్లల్ని అటు పెద్దల్ని థ్రిల్ చేసేలా ఉంటాయి. ఓ కొత్త సినిమాటిక్ అనుభూతిని అందిస్తాయి.టైటిల్ కార్డ్స్‌తోనే ప్రభాస్ వాయిస్‌తో కళింగ యుద్ధ నేపథ్యాన్ని.. తొమ్మిది గ్రంథాలకి ఉన్న విశిష్ఠతను, శక్తిని పరిచయం చేసిన తీరు ప్రేక్షకులకు ఓ సర్‌ప్రైజ్ ఎలిమెంట్. దీంతో కథ మొదలైన దగ్గరి నుంచే ప్రేక్షకుడు దానితో కలిసి ప్రయాణం చేయడం ప్రారంభిస్తాడు. ఆ తర్వాత ఒకవైపు అంబిక.. మరోవైపు మహావీర్ లామా పాత్రల్ని తెరపైకి తెచ్చి.. వాళ్ల లక్ష్యాల్ని.. వారివల్ల కథలో సంఘర్షణ ఎలా పుట్టనుందన్నది రుచి చూపించారు. ఇక లామా నుంచి ఎదురు కానున్న ముప్పు అడ్డుకునేందుకు అంబిక బిడ్డను వెతికి తీసుకొచ్చేందుకు కథానాయిక సిద్ధమవ్వడం.. ఈ క్రమంలో చార్మినార్ కుర్రాడిగా హీరో తెరకు పరిచయమైన తీరు.. ఈ మధ్యలో వచ్చే యాక్షన్ సీక్వెన్స్ అలరిస్తాయి. హీరో ఎప్పుడైతే తన జన్మ రహస్యాన్ని.. తల్లి సంకల్పాన్ని తెలుసుకుని మిరాయ్ అస్త్రాన్ని సాధించేందుకు ప్రయాణం ప్రారంభిస్తాడో అక్కడి నుంచే కథ మరింత రసవత్తరంగా మారుతుంది. ఈ క్రమంలో కళ్లు చెదిరేలా సంపాతి ఎపిసోడ్‌తో విరామ సన్నివేశాల్ని తీర్చిదిద్దుకున్న విధానం ప్రేక్షకుల్ని థ్రిల్ చేస్తుంది.మిరాయ్ వేద చేతికి వచ్చాక అతను యోధాగా ఎలా మారాడు.. తల్లి జాడను వెతుక్కుంటూ వెళ్లిన ప్రయాణంలో అతను తెలుసుకున్న నిజమేంటి ఆమె తొమ్మిదో గ్రంథాన్ని దాచి పెట్టిన ప్రాంతాన్ని అతనెలా కనిపెట్టాడు అక్కడికి ఎలా చేరుకున్నాడు ఆ గ్రంథం కోసం మహావీర్ లామాకు వేదకు మధ్య ఎలాంటి పోరు సాగిందన్నది ద్వితీయార్ధానికి కీలకం. వీటిలో వేద మిరాయ్ శక్తిని అర్థం చేసుకుని.. దాన్ని తన అస్త్రంగా చేసుకుని యోధగా మారడం.. ఈ క్రమంలో దాని సాయంతో మహావీర్ లామా గ్యాంగ్‌ను చితక్కొటడం థియేటర్లో ప్రేక్షకులకు మంచి కిక్ ఇస్తుంది. మహావీర్ లామాగా మనోజ్ విలనిజం.. తన లుక్, స్క్రీన్ ప్రజెన్స్ చక్కగా కుదిరాయి. అయితే ఆ పాత్ర గతాన్ని ఇంకాస్త శక్తిమంతంగా తీర్చిదిద్దాల్సింది. హీరో తల్లిగా అంబిక పాత్రలో శ్రియ ఆకట్టుకుంటుంది. కథలో ఎంతో ప్రాధాన్యమున్న పాత్ర ఆమెది. జగపతిబాబు, జయరామ్ పాత్రల పరిధి చిన్నదే అయినా కథలో ప్రాముఖ్యత ఉంది. రితికా హీరోకి దారి చూపే పాత్రగా కనిపించింది.

## దెయ్యం బ్యాక్ డ్రాప్‌లో మరో మూవీ

### బెల్లంకొండ, అనుపమల కిష్కింధపురి




రాఘవ్ (బెల్లంకొండ సాయిశ్రీనివాస్), మైథిలి (అనుపమ) ప్రేమికులు. ఆ ఇద్దరూ మరొక స్నేహితుడు (సుదర్శన్)తో కలిసి ఘోస్ట్ వాకింగ్ పేరుతో హాంటెడ్ హౌసెస్ టూర్స్‌ని నిర్వహిస్తుంటారు. థ్రిల్ కోరుకునే వాళ్లందరినీ కలిపి ఓ పాడుబడిన బంగ్లాల్లోకి తీసుకెళ్లి అక్కడ దెయ్యాలు ఉన్నాయని నమ్మిస్తూ థ్రిల్ పంచడమే ఆ టూర్ ఉద్దేశం. అలా ఓసారి 11 మందితో కలిసి కిష్కింధపురి అనే ఊరి పరిసరాల్లో ఉన్న సువర్ణమాయ అనే రేడియో స్టేషన్‌కి వెళతారు. 1989లోనే పాడుబడిన స్టేషన్ అది. అందులోకి అడుగు పెట్టాక రేడియో నుంచి ఓ వాయిస్ వినిపిస్తుంది. అది దెయ్యంలా మారిన వేదవతి వాయిస్ అని ఆ తర్వాత తెలుస్తుంది. సువర్ణమాయలోకి అడుగు పెట్టిన 11 మందిలో ఎవ్వరినీ వదిలిపెట్టనని వార్నింగ్ ఇస్తుంది వేదవతి. చెప్పినట్టుగానే వెంటనే ఆ బృందంలో ముగ్గురు చనిపోతారు. ఆ తర్వాత అందులోని ఓ చిన్నారి టార్గెట్ అవుతుంది. అది పసిగట్టిన రాఘవ్ తన ప్రాణాల్ని అడ్డుపెట్టి దెయ్యానికి ఎదురెళతాడు. అసలు ఆ వేదవతి ఎవరు ఎందుకు దెయ్యంలా మారింది సువర్ణమాయ స్టేషన్‌తో ఆమెకున్న సంబంధం ఏమిటి అందులోకి వెళ్లినవాళ్లని ఎందుకు చంపేస్తోందిఅన్నది చిత్ర కథ. హారర్‌తో పాటు, థ్రిల్లింగ్ అంశాల మేళవింపుతో రాసుకున్న కథ ఇది. ప్రథమార్ధంలో దెయ్యాన్ని చూపిస్తూ భయపెట్టేందుకు.. ద్వితీయార్ధంలో ఆ దెయ్యం వెనకున్న కథని చెబుతూ థ్రిల్‌ని పంచేందుకు ప్రయత్నిస్తుందీ సినిమా. భయపెట్టడం వరకూ ఫర్వాలేదనిపిస్తుంది కానీ, ద్వితీయార్ధంలో థ్రిల్లింగ్ అనుభూతి కాస్త తగ్గింది. అయితే, థియేటర్‌లో ఉన్నంతసేపూ ఆ కథలో చోటు చేసుకునే మలుపులు ఆసక్తిని రేకెత్తిస్తాయి. సినిమాలో చాలా చోట్ల లాజిక్‌ని పక్కనపెట్టి భయపెట్టే ప్రయత్నం కనిపిస్తుంది.సువర్ణమాయ రేడియో స్టేషన్‌లోకి అడుగుపెట్టాకే అసలు కథ మొదలవుతుంది. అక్కడ వేదవతి వాయిస్ వినిపించడంతో కథలో హారర్ కోణం వెలుగులోకి వస్తుంది. రైల్‌లో ఉన్న ఇద్దరు పైలట్లని చంపడం, ఆ తర్వాత నిర్మాణంలో ఉన్న బిల్డింగ్‌పై నుంచి ఒకరిని కిందకి పడేసి చంపే సన్నివేశాలు కథలోని అసలు సిసలు హారర్ నేపథ్యాన్ని పరిచయం చేస్తుంది. కథానాయకుడు ఒక పక్క మిగిలినవాళ్ల ప్రాణాల్ని కాపాడుతూనే, మరోపక్క సువర్ణమాయ కథ తెలుసుకునేందుకు ప్రయత్నించే క్రమంతో సెకండాఫ్ మొదలవుతుంది. ఫ్లాష్‌బ్యాక్‌గా వచ్చే సువర్ణమాయ స్టేషన్, వేదవతి, విశ్రవ పుత్ర కథలు సినిమాకి కీలకం. ఆ కథంతా సినిమా చూస్తున్నంతసేపూ ఆసక్తికరంగానే అనిపించినా, విశ్రవపుత్ర కథ మాత్రం రాక్షసుడు సినిమాలోని ఓ ఎపిసోడ్‌ని గుర్తు చేస్తుంది. బెల్లంకొండ శ్రీనివాస్ కొత్త జోనర్‌ని ప్రయత్నిస్తూనే... తన మార్క్ యాక్షన్ అంశాల్ని మిస్ కాకుండా చూసుకున్నారు. యాక్షన్ అవతారంతో మెప్పిస్తూనే... హారర్ ప్రధానంగా సాగే సన్నివేశాల్లో మంచి నటనని ప్రదర్శించారు. అనుపమ (ఆఘూశపశ శసశప।÷ఔశసశ) అందంగా కనిపిస్తూనే, ద్వితీయార్ధంలో భయపెడుతుంది. ఆమె దెయ్యంగా మారే ఎపిసోడ్ ఆకట్టుకుంటుంది. విశ్రవపుత్ర పాత్రలో నృత్య దర్శకుడు శాండీ మాస్టర్ చాలా బాగా నటించారు. ఆయన ప్రథమార్ధంలో కనిపించిన విధానమే భయపెడుతుంది. సీనియర్ కథానాయిక ప్రేమ నటన ఆకట్టుకుంటుంది. డీ గ్లామర్‌గా కనిపిస్తూ ఆమె తల్లి పాత్రకి ప్రాణం పోశారు. పతాక సన్నివేశాల్లోనూ ఆమె పాత్ర ఓ మంచి మలుపునిస్తుంది. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com